వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 118 విశాఖపట్నం, 16 ఫిబ్రవరి 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## దివ్యాంగ జనుల కు సంబంధించిన రంగంలో భారతదేశ ప్రభుత్వానికి, దక్షిణ ఆఫ్రికా గణతంత్ర ప్రభుత్వానికి మధ్య అవగాహన ఒప్పందం

**విజయవాడ, (పీఐబీ):** దివ్యాంగ జనుల కు సంబంధించిన రంగంలో సహకారాని కి గాను భారతదేశ ప్రభుత్వాని కి మరియు దక్షిణ ఆఫ్రికా గణతంత్ర ప్రభుత్వాని కి మధ్య అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్‌ఒయు) పై సంతకాలు చేయడానికి గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదాన్ని ఇచ్చింది.

ఈ ద్వైపాక్షిక అవగాహన పూర్వక ఒప్పందం దివ్యాంగ జనుల సంబంధి రంగం లో సంయుక్త కార్యక్రమాల ను అమలు పరచడం ద్వారా భారత గణతంత్ర ప్రభుత్వాని కి చెందిన దివ్యాంగ జనుల సాధికారిత విభాగాని కి మరియు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వాని కి మధ్య సహకారాన్ని ప్రోత్సహించనుంది. ఇది భారతదేశాని కి మరియు దక్షిణ ఆఫ్రికా కు మధ్య ద్వైపాక్షిక సంబంధాల ను బలోపేతం చేస్తుంది. పరస్పరం అంగీకారం కుదిరే మేరకు, రెండు దేశాల మధ్య సహకారాని కి సంబంధించిన నిర్దిష్ట ప్రతిపాదనల ను ఎమ్‌ఒయు చెల్లుబాటు అయ్యే కాలం లో ఆచరణ లోకి తీసుకు రావడం జరుగుతుంది.

రెండు దేశాల లో దివ్యాంగ జనులు (పిడబ్ల్యుడి న్) మరియు వార్ధక్యం బారిన పడ్డ జన సంఖ్య కు మరీముఖ్యం గా అవసరం అయ్యేటటువంటి ఆధునికమైన, విజ్ఞాన శాస్త్ర సంబంధమైన, మన్నికైన, తక్కువ ఖర్చు లో లభ్యం కాగల ఉపకరణాల ను మరియు సహాయక సాధనాల ను అందించాలి అనేది ఈ ఎమ్‌ఒయు యొక్క ముఖ్య ఉద్దేశ్యం గా ఉంది.

గాంధీ మహాత్ముడు ఒక వంద సంవత్సరాల కాలాని కంటే పూర్వం దక్షిణ ఆఫ్రికా లో సత్యాగ్రహ ఉద్యమాన్ని మొదలు పెట్టిన కాలం నుండి స్వాతంత్ర్యం కోసం మరియు న్యాయం కోసం పోరాటం సాగిన నేపథ్యం లో దక్షిణ ఆఫ్రికా మరియు భారతదేశం ఒక సుదీర్ఘమైనటువంటి చరిత్రాత్మక బంధాన్ని మరియు సంబంధాల ను ఏర్పరచుకొన్నాయని చెప్పాలి. జాతి విచక్షణ కు వ్యతిరేకం గా సాగిన ఉద్యమాని కి సంఘీభావాన్ని వ్యక్తపరచిన అంతర్జాతీయ సముదాయం లో భారతదేశం ముందువరుస లో నిలబడింది. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతర కాలం లో, 1993 వ సంవత్సరం లో దక్షిణ ఆఫ్రికా తో దౌత్య సంబంధాల పునరుద్ధరణ చోటు చేసుకొంది. మరి ఆ తరువాత కాలం లో అంటే 1997 వ సంవత్సరం లో మార్చి మాసం లో భారతదేశం మరియు దక్షిణ ఆఫ్రికా ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నెలకొల్పుకొన్నాయి. తదనంతరం, దక్షిణ ఆఫ్రికా తో ద్వైపాక్షిక స్థాయి లోను, బిఆర్‌ఐసిఎస్, ఐబిఎస్ఎ తదితర వేదిక ల ద్వారాను మన మధ్య సన్నిహిత, మిత్రపూర్వక సంబంధాలు దృఢ తరంగ మారాయి. ఆర్థిక సహకారం, వాణిజ్య పరమైన సహకారం, రక్షణ, సంస్కృతి, ఆరోగ్యం, మానవీయ ఒప్పందాలు, సార్వజనిక పరిపాలన, విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక విజ్ఞానం వంటి విభిన్న రంగాల లో రెండు దేశాల కు మధ్య అనేక ద్వైపాక్షిక ఒప్పందాలు రూపు ను దాల్చాయి. మానవ వనరుల అభివృద్ధి లో సహకారాన్ని ప్రోత్సహించడం లో భారతదేశాని కి చెందిన టెక్నికల్ ఎండ్ ఇకానామిక్ కోఆపరేశన్ ప్రోగ్రామ్ (ఐటిఇసి) ఒక ఉపయోగకరమైనటువంటి మార్గం గా పాటుపడింది. కోవిడ్-19 మహమ్మారి కి ఎదురొడ్డి పోరాడడం తో పాటుగా ఇతర ప్రపంచ స్థాయి సవాళ్ళ ను పరిష్కరించడం లో దక్షిణ ఆఫ్రికా కు మరియు భారతదేశాని కి మధ్య ద్వైపాక్షిక సహకారం చెప్పుకోదగ్గది గా ఉండింది. వేరు వేరు ఇతర మంత్రిత్వ శాఖలు/విభాగాలు కూడా వాటి కి సంబంధించినటువంటి రంగాల లో సహకారం కోసం ఎమ్‌ఒయు ల పైన/ఒప్పంద పత్రాల పైన సంతకాలు చేశాయి. ఈ పరిణామాలు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం తో గాఢతరమైన సంబంధాల ను చాటి చెబుతున్నాయి.

## చాముండి అవతారంలో చండీ మాత

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కురుక్షేత్ర వేదికగా విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో కొనసాగుతున్న శ్రీ లక్ష చండీ మహా యజ్ఞం విజయవంతంగా కొనసాగుతోంది. యజ్ఞభూమిలో బుధవారం చండీ మాత చాముండేశ్వరి అవతారంలో దర్శనమిచ్చింది. తమిళనాడు నుండి వెళ్ళిన అలంకార భట్టర్లు అమ్మవారిని విశేషంగా అలంకరించారు. మరోపక్క యజ్ఞంలో ఐదవ రోజు చండీ మాతను ఆరాధిస్తూ 6976 పారాయణ హోమాలు నిర్వహించారు. యజ్ఞంతో పాటు ఒకే సమయంలో సప్తశతి పారాయణ కూడా చేపట్టారు. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు, గుంతీ మాత దగ్గరుండి ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. పీఠాధిపతులను కలిసేందుకు భక్తులు భారీస్థాయిలో కురుక్షేత్ర తరలి వెళుతున్నారు. యజ్ఞ భూమిని సందర్శించి పీఠాధిపతుల ఆశీస్సులు అందుకుంటున్నారు. నిర్ణీత వ్యవధిలో యజ్ఞం పూర్తయ్యేలా చూడాలని స్వరూపానందేంద్ర స్వామి పండితులను ఆదేశించారు. దేశ (మిగతా 2లో)

## ఏపీ ఉద్యోగ నేతలకు భారీ ఊరట

### సర్కార్ షోకాజ్ నోటీసులపై హైకోర్టు స్టే..

ఏపీలో వైసీపీ సర్కార్ కూ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికీ మధ్య నెలకొన్న పొరు ఇవాళ మరో మలుపు తిరిగింది. గతంలో ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు ఆలస్యం కావడంపై గవర్నర్ కు ఫిర్యాదు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు కేఆర్ సూర్యనారాయణ, ఆస్కార్ రావు వంటి వారికి సర్కార్ షోకాజ్ నోటీసులు పంపింది. దీనిపై వారు హైకోర్టును ఆశ్రయించారు.

గవర్నర్ తో భేటీ అయిన వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ప్రభుత్వం తమకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై హైకోర్టును ఆశ్రయించిన ఉద్యోగ సంఘ నేతలకు ఇవాళ ఊరట లభించింది. ప్రభుత్వం ఉద్యోగ నేతలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులపై విచారణ జరిపిన హైకోర్టు.. వారిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతే కాదు గవర్నర్ తో భేటీ కావడం ప్రతీ ఒక్కరి ప్రాథమిక హక్కని కూడా స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. (మిగతా 2లో)

## జివిఎంసి కమిషనర్ ను కలిసిన సెంట్రల్ వాటర్ కమిషన్ టీం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో చేపడుతున్న తాగునీరు, భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, మురుగు నీటి శుద్ధి మొదలైన వాటి పనితీరును పరిశీలించేందుకు నగరానికి విచ్చేసిన సెంట్రల్ వాటర్ కమిషన్ టీం, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబును బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా సెంట్రల్ వాటర్ బోర్డు కమిషన్ డిప్యుటీ డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి ప్రసాద్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సైంటిస్ట్ నీలిమా పాటితో భేటీ అయి నగరంలో అమలవుతున్న తాగునీరు సరఫరా, భూగర్భ డ్రైనేజి, మురుగునీటి శుద్ధిచేయు విధానాన్ని వారికి వివరించారు.

ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న తాగునీటి (మిగతా 2లో)

## అమ్మాయి పుడితే రూ.50 వేలు

### మేఘాలయ బీజేపీ మేనిఫెస్టో

మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడు జేపీ నడ్డా బుధవారం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. మేఘాలయలో 7వ పే కమిషన్‌ను అమలు చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందిస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఆడపిల్ల పుడితే రూ. 50,000 బాండ్ ఇస్తామని నడ్డా తెలిపారు. కిండర్ గార్డెన్ నుండి బాలికలకు ఉచిత విద్యను అందిస్తామన్నారు.

వితంతువులు, ఒంటరి తల్లులకు సాధికారత కల్పించేందుకు ఏటా రూ.24,000 ఆర్థిక సహాయం అందించే పథకాన్ని ప్రారంభిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొంది. ఉజ్జల పథకం లబ్ధిదారులకు ఏటా రెండు ఎల్‌పీజీ సిలిండర్లు అందజేస్తామని నడ్డా తెలిపారు. మేఘాలయలో ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనుండగా.. మార్చి 2న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. (మిగతా 2లో)

## ఫైలేరియా వ్యాధి నియంత్రణకు మాత్రల పంపిణీ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఫైలేరియా వ్యాధి నియంత్రణకు (అల్బెండజోల్, డి ఇథైల్ కార్బమజైన్ సిట్రేట్ - (డి.ఇ.సి)) మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథ రావు అన్నారు. సులిపురుగులు, ఏలిక పాముల నివారణకు, తద్వారా సంభవించే రక్త హీనత నివారణకు అల్బెండజోల్ మాత్రలు, ఫైలేరియా వ్యాధి నియంత్రణతోపాటు ఏలిక పాముల నివారణకు డి.ఇ.సి మాత్రలు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఫైలేరియా మాత్రల పంపిణీ స్థానిక జ్యోతి రావు పూలే బిసి గురుకులంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బుధ వారం మాత్రల పంపిణీ ప్రారంభించారు. 15వ తేదీన మండలు తీసుకోని వారికి 16, 17 తేదీల్లో పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. స్థానిక ఎ.ఎన్.ఎం పద్ద కూడా మాత్రలు పొందవచ్చని ఆయన సూచించారు. 2 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు వంద మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్ర ఒకటి, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు రెండు వందల మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్రలు రెండు, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలని, 15 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మూడు వందల మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్ర మూడు, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. రెండు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారికి మాత్రలు వేయరాదని అన్నారు. ఆహారం తీసుకున్న తర్వాత (మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

## (మొదటి పేజీ తరువాయిలు)

### చాముండి అవతారంలో చండీ మాత

నలుమూలల నుండి భారీ ఎత్తున బ్రాహ్మణోత్తములంతా ఒకేచోటకు చేరి ఇంత పెద్ద క్రతువును నిర్వహించడం ఇదే తొలిసారని, యజ్ఞ ఫలాలు అందరికీ అందాలంటే బ్రాహ్మణులంతా పూర్ణాహుతి వరకు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

### ఏపీ ఉద్యోగ నేతలకు భారీ ఊరట

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారీ ఎత్తున చేపడుతున్న సంక్షేమం కారణంగా ఉద్యోగుల జీత భత్యాల చెల్లింపు దాదాపు ప్రతీ నెలా ఆలస్యమవుతోంది. దీనిపై ఆసంతృప్తిగా ఉన్న ఉద్యోగులు పలుమార్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ను ఆశ్రయించారు. తమకు సకాలంలో జీతభత్యాలు ఇప్పించేలా చూడాలన్నారు. అయితే ఇది రోస నిబంధనలకు విరుద్ధమంటూ ప్రభుత్వం వారికి షోకాజ్ నోటీసులు పంపింది. ఇప్పుడు వాటిపై హైకోర్టు స్టే ఇచ్చింది.

### జివిఎంసి కమిషనర్ ను కలిసిన సెంట్రల్ వాటర్ కమిషన్ టీం

సరఫరా, భూగర్భ డ్రైనేజీ మురుగు నీటి శుద్ధి లాంటి పనులు ఏవిధంగా అమలు చేస్తున్నారో పరిశీలించడానికి వచ్చామని, కమీషనర్ అన్ని వివరాలు తెలిపారని వాటి ఆధారంగా నగరంలో ప్రతి ప్రాంతానికి వెళ్లి ప్లాంట్ ల నిర్వహణ ఏ విధంగా అమలు చేస్తున్నారో పరిశీలిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో పర్యవేక్షక ఇంజినీర్ కెవిఎన్ రవి, కార్యనిర్వాహక ఇంజనీర్ ఏడుకొండలు పాల్గొన్నారు.

### అమ్మాయి పుడితే రూ.50 వేలు

పిఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మాట్లాడుతూ, "మేము ఈ పథకం క్రింద రైతులకు చెల్లించే మొత్తాన్ని సంవత్సరానికి 2000 రూపాయలు పెంచాలని మేము నిర్ణయించుకున్నాము" నడ్డా అన్నారు. మేఘాలయలో 2018 ఫిబ్రవరిలో గతంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పార్టీ నేతృత్వంలోని సంకీర్ణం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాన్రాడ్ సంగ్మా మేఘాలయ ముఖ్యమంత్రి అయ్యారు.

### ఫైలేరియా వ్యాధి నియంత్రణకు మాత్రల పంపిణీ

మాత్రమే మాత్రలు వేయాలని, భారీ కడుపుతో మాత్రలు తీసుకోరాదనిఆయన పేర్కొన్నారు. మాత్రల వలన ప్రయోజనం కలుగుతుందని, దుష్ప్రభావాలు ఉండవని చెప్పారు. మాత్రలు వేసుకొన్న అనంతరం ఆరోగ్యంలో మార్పులు, అస్వస్థత కలుగుతున్నట్లు సందేహం కలిగితే వెంటనే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి విజయనగరం జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమం పూర్వ విజయనగరం జిల్లాలో ఉన్న 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధితో సహా 4 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 2 పిహెయు యూనిట్లు పరిధిలో మొత్తం 7,01,884 మందికి మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్. కె ప్రాజెక్టు అధికారి డా. దవళ భాస్కరరావు, ప్రోగ్రాం అధికారులు డా.ఎం.వినోద్, ఎస్.బి.సి.సి సమన్వయకర్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లి పారిశుధ్యం పట్ల దృష్టి సారిస్తున్న జోనల్ కమిషనర్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ కమిషనర్ రమణ రావునిత్యం పట్టణంలోని వార్డులను పర్యటిస్తూ పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కాలువలలో పేరుకుపోయిన సి ల్టు, చెత్త ఎప్పటికప్పుడు తరలించాలని పారిశుధ్య సిబ్బందికి, అదేశాలు జారీ చేస్తున్నారు. అలాగే రోడ్డుపై వేసిన చెత్తను డబ్బాలలో వేయాలని వ్యాపారులకు తెలపాలని, రోడ్డుపై ఇష్టానుసారంగా చెత్తను వేయడం తగదని ఆయన వ్యాపారులకు నేరుగా తెలియజేస్తున్నారు. అనకాపల్లి పట్టణాన్ని అందాల అనకాపల్లి గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతలో నెంబర్ వన్ పట్టణంగా తీర్చిదిద్దాలని అందుకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరుతున్నారు.

### విశ్రాంతి ఉపాధ్యాయుడు రామారావు మృతి

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** బంధ ఖైలు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు సురగం రామారావు మంగళవారం మృతి చెందారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన స్వగ్రామమైన బంధబయలు లో సాయంత్రం తుది శ్వాస విడిచారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించబడునని కుటుంబ సభ్యులు తెలిపారు.

# కొత్తచెరువులో కబ్జాలను అరికట్టాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మున్సిపాలిటీలోని కొత్తవలస, మణికంఠ కాలనీ చివరన ఉన్న కొత్త చెరువులో కబ్జాలను అరికట్టాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. బుధవారం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహా చక్రవర్తి, పార్వతీపురం మండల అధ్యక్షులు బలగ శంకర్రావులతో కలిసి కొత్తచెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 180, 181 కలిగిన 3.90 ఎకరాల ఆయకట్టు చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అందుకే చెరువు ను పరిశీలించడం జరిగిందన్నారు. స్థానికుల మాటల ప్రకారం కొత్తచెరువు పై కబ్జాదారుల కన్ను పడిందన్నారు. వారు కొత్తచెరువును ఆక్రమించకుండా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే కొత్తచెరువు కబ్జాలకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అక్కడ నివాసిలతో వారు చెరువు విషయమై చర్చించారు. ఈ సందర్భంగా అక్కడ మహిళలు మాట్లాడుతూ చెరువు సాగునీరుతో పాటు భూగర్భ జలాల రక్షణకు కాలనీ మురుగునీటి పారుదలకు అన్ని విధాల ఉపయోగపడుతుందన్నారు. ఇటీవల కొంతమంది వచ్చి చెరువులో కబ్జాలకు ప్రయత్నాలు చేశారన్నారు. అయితే వారి ప్రయత్నాన్ని తాము తిప్పి కొట్టామని తెలిపారు. ఈ సందర్భంగా చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ పార్వతీపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పడ్డాక స్థలాలకు విపరీతమైన ధరలు పెరిగాయని, దీంతో కబ్జాదారులు కళ్ళు చెరువులపై పడ్డాయన్నారు. సంబంధిత శాఖ అధికారుల అలసత్వాన్ని చూసుకొని కబ్జాదారులు చెరువులను, బంధలను కబ్జా చేస్తున్నారన్నారు చెరువులను ఎవరు ఆక్రమించారదన్న న్యాయస్థానం ఆదేశాలను కబ్జాదారులు గమనించాలన్నారు.

# అదానీ'కి కొత్త చిక్కులు.. రంగంలోకి సీబీఐ.. ఈడీ?

**న్యూఢిల్లీ:** అదానీ సంపద హిండెన్ బర్గ్ నివేదికకు ఒకలా.. ఆ తర్వాత ఒకలా మారింది. కరోనా కాలంలోనూ అదానీ గ్రూప్ సంస్థల వేలాది కోట్లు అర్జించాయి. అన్ని రంగాలు దెబ్బతిన్న అదానీ వ్యాపారం మాత్రం ఏమాత్రం చెక్కు చెదరలేదు. దీంతో అదానీ కంపెనీ షేర్ల విలువకు రెక్కలొచ్చాయి. దీంతో అదానీ సంపద అమాంతం పెరిగి పోయిన సంగతి తెల్సిందే.అయితే న్యూయార్క్ కు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ అదానీ గ్రూప్ వ్యాపారాల్లో భారీగా అవకతవకలు జరిగాయని తన నివేదికలో పేర్కొంది. అదానీ వ్యాపారం గాలిమేడలనీ ఆ సంస్థ ప్రకటించిన తర్వాతి నుంచి సీన్ రివర్స్ అయింది. అదానీ షేర్స్ కనిష్టానికి పడిపోయాయి. ఈక్రమంలోనే హిండెన్ బర్గ్ రిపార్టుపై అదానీ సంస్థలు ఎదురుదాడికి దిగి విమర్శలు గుప్పించాయి.దీంతో ఇరువర్గాల మధ్య వాడివేడి మాటలయుద్ధం జరిగింది. ఇక అదానీ గ్రూప్ సంస్థ షేర్ల పతనాన్ని కట్టడి చేసేందుకు అన్ని చర్యలు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. దీంతో వేల కోట్ల సంపద ఆవిరైపోయింది. కొద్ది రోజుల వ్యవధిలో

ప్రపంచ ధనవంతుల జాబితాలో టాప్ స్థేసులో ఉన్న గౌతమ్ అదానీ టాప్ 20లోని సైతం దిగజారిపోయారు. అంతేకాకుండా అదానీ ప్రతిష్ట సైతం మసక బారుతూ వస్తుంది. అదానీ గ్రూప్ లోని అవకతవకలపై విచారణ జరపాలంటూ పార్లమెంటులో కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుబట్టగా కొందరు సుప్రీం తలుపుతట్టారు.

అదానీ గ్రూప్ పై దర్యాప్తుకు ఆదేశించాలని కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ సుప్రీంలో పిటిషన్ వేయగా విచారణకు స్వీకరించింది. ఎల్లుండి దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది.కాగా ఇప్పటికే పార్లమెంటులో జేపీసీ కోసం విపక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో ధర్మాసనం నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

అదానీ గ్రూప్ పై వచ్చిన తీవ్ర ఆరోపణలపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని కాంగ్రెస్ నేత డాక్టర్ జయా ఠాకూర్ కోరగా సీజేఐ డీవై చంద్రచూడ్ తొలుత ఫిబ్రవరి 24 విచారిస్తామని వెల్లడించారు.అయితే ఇప్పటికే ఈ ఘటనపై రెండు పిటిషన్లు దాఖలయ్యాయని పిటి విచారణ ఫిబ్రవరి 17న ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది సీజే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ పిటిషన్లతో కలిసి దీనిని కూడా అదే రోజు విచారిస్తామని సీజేఐ తెలిపారు. కాగా అదానీ గ్రూపులో ఎల్ఐసీ.. ఎస్బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు పెట్టుబడులు పెట్టడంపై విచారణ చేయాలని పిటిషన్లు కోరుతున్నారు.బహిరంగ మార్కెట్లో అదానీ షేర్ విలువ రూ. 1800లు ఉండగా ఈ రెండు సంస్థలు మాత్రం రూ.3200 చెల్లించి ఒక్కో షేర్ కొనుగోలు చేయడాన్ని వారు ప్రశ్నించారు. గౌతమ్ అదానీ.. ఆయన అనుచరులు వేల కోట్ల ప్రజా ధనాన్ని స్వాహా చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐ.. ఈడీ.. సెబీ.. ఆర్బీఐ సంస్థలతో దర్యాప్తుకు ఆదేశించాలని పిటిషన్ తరుపు న్యాయవాది కోరారు.

# రూ.100 నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ!

**న్యూఢిల్లీ:** తెలుగు సినీ దిగ్గజంగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న నటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు. టాలీవుడ్ లెజెండరీ నటులలో ఆయన తర్వాత ఎవరైనా ఉంటారు. అలాంటి ఎన్టీఆర్ తరువాత తెలుగుదేశం పార్టీ పెట్టి దేశ చరిత్రలో ఎవరికి సాధ్యం కాని విధంగా తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని కూల్చి అధికారంలోకి వచ్చారు. ఆ తరువాత మళ్ళీ ఓడిపోయిన మరోసారి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.ఇలా నటన నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన వాడిగా ఎన్టీఆర్ అరుదైన గౌరవాన్ని గుర్తింపుని సొంతం చేసుకున్నారు. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలో ఎన్టీఆర్ అధికారానికి దూరం అయినా కూడా తెలుగు ప్రజలు గర్వించే వ్యక్తిగా ఆతన కీర్తి చిరస్థాయిగా మిగిలిపోతుంది. అయితే భారతరత్న

అందుకోవాల్సిన వ్యక్తికి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తమకే వ్యతిరేక పార్టీ రాజకీయ నాయకుడు అనే ముద్ర వేసి ఇవ్వలేదనే ప్రచారం ఇప్పటికి ఉంది.ఇదిలా ఉంటే ఇన్నేళ్ళ తర్వాత ఎన్టీఆర్ కి కేంద్ర ప్రభుత్వం అరుదైన గౌరవం ఇవ్వనుంది. వంద రూపాయిల నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ వేసి రిలీజ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒప్పుకుంది. ఇక దీనికి సంబంధించి బీజేపీ నాయకురాలు ఎన్టీఆర్ కుమార్తె పురందరేశ్వరితో ప్రత్యేకంగా భేటీ అయ్యి సమూనాని చూపించినట్లు తెలుస్తుంది. ఇక సమూనాకి ఆమె కూడా అంగీకారం తెలిపినట్లుగా సమాచారం. ఇలా రిజర్వ్ బ్యాంకు ప్రముఖ లెజెండ్రీ వ్యక్తుల చిత్రాలతో నాణేలని రిలీజ్ చేస్తుంది. ఈ సారి సీనియర్ ఎన్టీఆర్ బొమ్మతో వంద రూపాయిల నాణెం రిలీజ్ చేయడానికి సిగ్నల్ ఇవ్వడం నిజంగా గొప్ప విషయం అని చెప్పాలి. తెలుగు దేశం పార్టీ కూడా అధికారంలో ఉన్న ఎప్పుడూ కూడా ఎన్టీఆర్ కి జాతీయ స్థాయిలో గౌరవం అందించే విధంగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.అయితే బీజేపీ ప్రభుత్వంలో పురందరేశ్వరి భాగం కావడంతో ఇప్పుడు ఆమె కల్పించుకోవడంలో ఎన్టీఆర్ బొమ్మతో నాణెం విడుదల చేసి ఆయనకి గౌరవం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావడం విశేషం.

# ఘనంగా ముగిసిన అంతర్ జిల్లాల అర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గత మూడు రోజులుగా జరుతున్న అంతర్ జిల్లాల అర్చరీ చాంపియన్ షిప్ పోటీలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలలో గెలుపొందిన విజేతలకు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనటం సంతోషదాయకం అన్నారు. పోటీలలో విజేతలుగా గెలుపొందిన వారు రానున్న కాలంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఏ పోటీలో అయినా గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు నిరుత్సాహపడకుండా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగితే భవిష్యత్ లో విజయాలను సొంతం చేసుకుంటూరని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలచిన విజేతలకు పతకాలతో పాటూ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. పోటీల్లో 14 సంవత్సరాల బాలికల విభాగంలో పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన బి. గాయత్రి వల్లి మొదటి స్థానం కైవసం చేసుకోగా, చిత్తూరు జిల్లాకు చెందిన కె. సాయి సుజయ, డి. గిరికా రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు చెందిన ఈ. శివదుర్గ నాల్గవ స్థానం దక్కించుకున్నారు.

14 సంవత్సరాల బాలుర విభాగంలో మొదటి స్థానం విశాఖపట్నం కు చెందిన ఎస్.రామ్ చైతన్య దక్కించుకోగా, ద్వితీయ స్థానంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన జి. వెంకటలోకేశ్, తృతీయ స్థానంలో వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు చెందిన వై. నవనీష్, నాల్గవ స్థానంలో చిత్తూరు జిల్లాకు చెందిన వై. ధీమంత్ ప్రసాద్ దక్కించుకున్నారు. 17సంవత్సరాల బాలికల విభాగంలో మొదటి స్థానం చిత్తూరు జిల్లాకు చెందిన ఎం.సంజన, ద్వితీయ స్థానంలో వై.ఎస్. ఆర్. కడప జిల్లాకు చెందిన కె. దీపికా, తృతీయ స్థానంలో వై. ఎస్. ఆర్.కడప జిల్లాకు చెందిన టి. శీర్షప్రియ, నాల్గవ స్థానంలో విజయనగరం జిల్లాకు చెందిన జి. లహరి విజేతలుగా నిలిచారు.17 సంవత్సరాల బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో విశాఖజిల్లాకు చెందిన అర్.నాగేంద్రబాబు నాయక్, ద్వితీయ స్థానంలో వై.ఎస్. ఆర్. కడప జిల్లాకు చెందిన జి. భాస్కర్, తృతీయ స్థానంలో పి. వి. ఎస్. కే. భరత్ చిత్తూరు జిల్లా నాల్గవ స్థానంలో విశాఖ జిల్లాకు చెందిన కె. భరత్ తేజ విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి. రమణ, క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పి. వెంకటరమణ, గాంధీ, ఎం. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

గురువారం 16-02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

తిథి : బ. ఏకాదశి రా. 11.00
నక్షత్రం : మూల రా. 07.26
వర్జ్యం : సా. 06.11 ల 07.41 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


### భారతదేశ వ్యాప్తంగా బ్రాండ్ కు తాజా నూతన ముఖచిత్రంగా నిలువనున్న రష్మిక మందన్న

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** ఈ ప్రేమికుల దినోత్సవ వేళ, ఆప్టోదికరించబడిన నూతన ప్రేమకథతో, క్లియర్ రిఫ్రెషింగ్ డ్రింక్ , 7 అప్ నేడు యూత్ ఐకాన్ మరియు సూపర్‌స్టార్ రష్మిక మందన్నను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్లు ఓ భారీ ప్రకటనను చేసింది. ఈ భాగస్వామ్యం ను వినోదాత్మక, ఉల్లాసపరిచే వీడియోతో వెల్లడించారు. దీనిలో అత్యద్భుతమైన మరియు ఉబెర్ కూల్ రష్మిక , 7 అప్ యొక్క ఫిడో డిడో తన వాలెంటైన్‌గా పేర్కొంటూ అతనికి ఫ్లైయింగ్ కిస్‌లను అందిస్తుంటుంది.

రష్మిక మందన్న పురస్ నేషనల్ క్రష్ ఆఫ్ ఇండియా లక్షలాది మంది హృదయాలను తన పక్కింటి అమ్మాయి వ్యక్తిత్వంతో కొల్లగొట్టింది. ఆమె యొక్క సరళమైన మరియు ఉత్సాహపూరితమైన నటన నేడు దేశంలో సుప్రసిద్ధ యువ మహిళా సూపర్‌స్టార్‌లలో ఒకరిగా ఆమెను నిలపాయి. ఈ బ్లాక్‌బస్టర్ భాగస్వామ్యం దేశ వ్యాప్తంగా 7 అప్ యొక్క బంధాన్ని మరింత బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

ఈ నియామకం గురించి నసీబ్ పురి, సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్, ఎనర్జీ, హైడ్రేషన్ అండ్ ఫ్లేవర్స్, పెప్సికో ఇండియా మాట్లాడుతూ "రష్మిక, తన తాజా మరియు చురుకైన వ్యక్తిత్వంతో అత్యంత వేగంగా భారతదేశం ఇష్టపడే యూత్ ఐకాన్‌లలో ఒకరిగా మారారు మరియు నిజంగా 7అప్ కు చక్కటి సరిజోడుగానూ నిలిచారు. ఆమెకున్న ఆశేష అభిమానగణం కారణంగా భారతదేశ వ్యాప్తంగా విభిన్న ప్రాంతాలకు మేము చేరుకోగలమనే విశ్వాసంతో ఉన్నాము. భారతదేశంలోని తారామణులలో తాజా అద్భుతం మాతో కలువడం వల్ల వైవిధ్యమైన, వినోదాత్మక, అనుసంధానిత ప్రచారాలను ముందుకు తీసుకువచ్చేందుకు మేము చాలా ఆనందంగా ఉన్నాము.

### పద్మభూషణ్ నోరి గోపాలకృష్ణమూర్తి జయంతి (ఫిబ్రవరి 16)

నోరి గోపాలకృష్ణమూర్తి అంతర్జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న ప్రఖ్యాత ఇంజనీరు. సివిల్ ఇంజనీరింగులో ఇతని సేవలను గుర్తించిన భారతప్రభుత్వం 1963లో పద్మశ్రీ పురస్కారం, 1972లో పద్మభూషణ పురస్కారాలను ఇచ్చి సత్కరించింది. నోరి గోపాలకృష్ణమూర్తి 1910, ఫిబ్రవరి 16వ తేదీన గుంటూరు జిల్లా, బాపట్ల పట్టణంలో జన్మించారు . ఈయన తండ్రి పేరు నోరి వేంకటేశ్వరులు, తల్లి పేరు సుందరమ్మ. ఈయన ప్రాథమిక విద్యను బాపట్ల బోర్డు స్కూలులో చదివి 1924లో ఎస్.ఎస్.ఎల్.సి పరీక్ష ఉత్తీర్ణులయ్యారు . 1930లో మద్రాసులోని గిండీ ఇంజనీరింగు కళాశాలనుండి ఇంజనీరింగ్‌లో పట్టా తీసుకున్నారు..

ఈయన 1931లో అఖిలభారత పోటీ పరీక్షలలో ఉత్తీర్ణుడై, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసులో చేరారు . బాంబే మెట్రో పాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా, భారత ప్రభుత్వ వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉద్యోగబాధ్యతలు నిర్వహించారు .1979లో పదవీవిరమణ చేసిన తరువాత కన్సల్టెంట్గా దేశంలోని అనేక సాగునీటి, విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సహాయ సహకారాలను అందించారు . ఈయన మహారాష్ట్రలోని కొయినా డ్యాంకు రూపకల్పన చేశారు . భ్రాన్రంగల్ డ్యాం మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా వ్యవహరించారు . ఈ రెండు డ్యాములను అత్యద్భుతంగా తీర్చిదిద్దడంలో ఇతని కృషి ఉంది. ఈయన రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో పూనా, బెల్గాం విమానక్షయాలకు లోనోవాలా నావల్ ఇంజనీరింగ్ సెంటర్‌కు రూపకల్పన చేశారు . ఈయన ఇంకా ప్రపంచ భారీ డ్యాముల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, ఇండో బంగ్లాదేశ్ జాయింట్ రివర్ కమిషన్ అధ్యక్షుడిగా సేవలను అందించారు . ఈయన సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఎన్నో పరిశోధనా పత్రాలను వివిధ సదస్సులలో సమర్పించారు . ఈయన భార్యపేరు సుందరరామరత్నం. వీరి కుమారులు నోరి పాండురంగ విఠల్, నోరి వాసుదేవ్ ఇద్దరూ సివిల్ ఇంజనీర్లుగా రాణించారు. నోరి పాండురంగ విఠల్ చీఫ్ లైత్వే సేఫ్టీ కమీషనర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు.. 1963లో భారత ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం 1972లో భారత ప్రభుత్వంచే పద్మభూషణ పురస్కారం అందుకున్నారు. ఈయన ముంబాయిలో 1995, ఫిబ్రవరి 25వ తేదీన మరణించారు . ఈయన జ్ఞాపకార్థం బాపట్ల పట్టణంలోని పటేల్ నగర్‌లో 2015లో ఈయన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

డా. జొన్నకూటి వెంకట ప్రమోద్ కుమార్
9490833108.

# విశాఖ సమాచారమ్

గురువారం 16-02-2023


## సికింద్రాబాద్ నుంచి తొలి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు..

**ప్యాకేజీ వివరాలివే**

1. తెలుగు రాష్ట్రాల్లోని టూరిస్టులకు శుభవార్త. ఐఆర్‌సీటీసీ టూరిజం సికింద్రాబాద్ నుంచి తొలి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును ప్రకటించింది. పుణ్య క్షేత్ర యాత్ర పేరుతో టూర్ ప్యాకేజీ ప్రకటించింది. ఈ టూర్ ప్యాకేజీలో పూరీ, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ లాంటి ఆధ్యాత్మిక క్షేత్రాలన్నీ కవర్ అవుతాయి. ఇది 7 రాత్రులు, 8 రోజుల టూర్ ప్యాకేజీ. మార్చి 18న టూర్ ప్రారంభం అవుతుంది.

ఈ టూర్ ప్యాకేజీ బుక్ చేసుకున్న పర్యాటకులు సికింద్రాబాద్, కాజీపేట్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, విశాఖపట్నం, విజయనగరంలో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ఎక్కొచ్చు.

మరి ఈ టూర్ ప్యాకేజీ ఎలా సాగుతుందో తెలుసుకోండి.

3. ఐఆర్‌సీటీసీ టూరిజం భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ఏ మొదటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరుతుంది.

కాజీపేట్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, విశాఖపట్నం, విజయనగరంలో పర్యాటకులు ఈ రైలు ఎక్కొచ్చు.

ఏ రెండో రోజు మధ్యాహ్నం 12 గంటలకు మాల్దీ పాత్‌పూర్ చేరుకుంటారు. అక్కడ్నుంచి పర్యాటకుల్ని పూరీ తీసుకెళ్తారు. పూరీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకోవచ్చు. రాత్రికి పూరీలో బస చేయాలి.

ఏ మూడో రోజు పూరీ నుంచి కోణార్క్ తీసుకెళ్తారు. కోణార్క్‌లో సూర్య దేవాలయాన్ని సందర్శించిన తర్వాత మాల్దీ పాత్‌పూర్‌కు తిరిగి తీసుకెళ్తారు. అక్కడ రైలు ఎక్కితే నాలుగో రోజు గయ చేరుకుంటారు. గయలో పిండ ప్రదానం, విష్ణుపాద ఆలయ సందర్శన ఉంటాయి. ఆ తర్వాత అక్కడ్నుంచి వారణాసికి బయల్దేరాలి. ఐదో రోజు వారణాసి చేరుకుంటారు. సారనాథ్, కాశీ విశ్వనాథ ఆలయం, కాశీ విశ్వనాథ కారిడార్, అన్నపూర్ణ దేవి ఆలయం సందర్శించుకోవాలి. గంగా హారతి కార్యక్రమంలో పాల్గొనొచ్చు. రాత్రికి వారణాసిలో బస చేయాలి.

ఏ ఆరో రోజు ఉదయం వారణాసి నుంచి అయోధ్య బయల్దేరాలి. అయోధ్య చేరుకున్నాక రామ జన్మభూమి, హనుమాన్ గఢీ సందర్శన ఉంటుంది. సాయంత్రం సరయు నది తీరంలో సంధ్యాహారతి కార్యక్రమంలో పాల్గొనాలి. ఆ తర్వాత అయోధ్య నుంచి ప్రయాగ్‌రాజ్ బయల్దేరాలి. ఏడో రోజు ప్రయాగ్ రాజ్ చేరుకున్న తర్వాత త్రివేణి సంగమం, హనుమాన్ ఆలయం, శంకర్ విమాన్ మండపం సందర్శించుకోవచ్చు. ఏడో రోజు తిరుగు ప్రయాణం ప్రారంభం అవుతుంది. ఎనిమిదో రోజు పర్యాటకులు స్వస్థలానికి చేరుకోవడంతో టూర్ ముగుస్తుంది.

ఏ . ఐఆర్‌సీటీసీ టూరిజం పుణ్య క్షేత్ర యాత్ర ప్యాకేజీ ధరలు చూస్తే భారత్ గౌరవ్ ట్రైన్ స్కీమ్‌లో భాగంగా భారతీయ రైల్వే సుమారు 33 శాతం తగ్గింపు అందిస్తోంది. కన్వెషన్ తర్వాతే ప్యాకేజీ ధరలు చూస్తే మూడు కేటగిరీల్లో ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి.

ఏ . ఎకానమి డబుల్, ట్రిపుల్ షేర్ ధర రూ.13,955 కాగా,

సింగిల్ షేర్ ధర రూ.15,300. స్టాండర్డ్ డబుల్, ట్రిపుల్ షేర్ ధర రూ.22,510 కాగా,

సింగిల్ షేర్ ధర రూ.24,085. ఇక కంఫర్ట్ డబుల్, ట్రిపుల్ షేర్ ధర రూ.29,615 కాగా, సింగిల్ షేర్ ధర రూ.31,510.

ఈ టూరిస్ట్ రైలులో మొత్తం 656 బెర్తులు ఉంటాయి.

అందులో స్లీపర్ 432, థర్డ్ ఏసీ 180, సెకండ్ ఏసీ 44 బెర్తులు ఉంటాయి.

ఏ ఎకానమీ కేటగిరీలో స్లీపర్ క్లాస్ ప్రయాణం, నాన్ ఏసీ గదుల్లో బస, స్టాండర్డ్ కేటగిరీలో థర్డ్ ఏసీ ప్రయాణం, కంఫర్ట్ కేటగిరీలో సెకండ్ ఏసీ ప్రయాణం, ఏసీ గదుల్లో బస, వాహనాల్లో సైట్ సీయింగ్, టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్, ట్రావెల్ ఇన్స్యూరెన్స్ కవర్ అవుతాయి.


భారతీయ రైల్వేస్

రక్షిత సమ్మె, ప్రత్యేక రుసుము, టికెటింగ్ వివరాలకు దయచేసి సందర్శించండి www.irctc.co.in/nsnet/nsnetmain.jsp లేదా 8448640000 కాల్ చేయండి

ఇ-వేలం ప్రకటన నెం.
జెబిడబ్ల్యు-13-2022-23

PUBLISHED

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రత్నేశ్ కుమార్ డివిజన్ వారు 18 వంతెన్కర్రలను ప్రయివేట్ భారత పౌరులు మరియు కంపెనీలు/సంస్థల నుండి ఇ-ఆక్షన్ బిడింగ్ మోడ్‌లో ఆన్ లైన్‌లేమీఎస్: www.ireps.gov.in ద్వారా విలయవాడ డివిజన్ యందు పాల్గొని స్క్రాప్ కాంట్రాక్టుల కొరకు ఈ-వేలన్ను ఆహ్వానిస్తున్నారు.

ఈ-వేలం షెడ్యూలు దగుల పరికరాలలేవిధ. వేలంలో కేటాయించు తన్నుల వివరములు ఐఆర్‌లేమీఎస్ వెబ్సైట్ నందు చదువగలరు.

కాంట్రాక్టు తేదీలు : 8 వెళ్ళండి స్క్రాప్ కాంట్రాక్టులు వేలంలో జప్తుచేయబడిన లాట్‌ల సంఖ్య : - లోహాలు-340యూ, ఎలక్ట్రిక్-820యూ, జెబిడబ్ల్యు-820యూ (ఎస్&టి, కోచింగ్-820యూ, జెకెపి-820యూ, వర్క్స్, కెపిఆర్-820యూ, ఎంటీ-820యూ, పిడిఎ-820యూ & ఇతరులు)వేలం షెడ్యూలు తేదీ మరియు తేదీని సమయం : - 21-02-2023 & 11:00 ఉదయం.

1. ఈ-వేలంలో పాల్గొనుట కొరకు జప్తరు దీటబడే సెక్యూరిటీ విధాన పాటించ ఉదువలెను.
2. జప్తరు ఎస్‌ఎమ్‌ఎస్ కరెంట్ లాగింగ్ కలిగి ఉండి ఐఆర్‌ఈఎమ్‌ఎస్ మామ్యూల్ నందు గల ఈ-వేలంతో ఎంరోల్ కలవబడి ఉండవలెను.
3. ఈ-వేలంలో పాల్గొనుట కొరకు ఐవ్ ప్లస్ ఆన్‌లైన్ సెర్టిఫ్ ఐడెన్టిటీ తప్పనిసరి. మరియు భారతీయ రైల్వేస్ యొక్క ఏ డివిజన్ బంధైన ఏ వేలంలోనైనా పాల్గొనుట కొరకు ఎటువంటి పోగోడాక్ ఆర్డరులు ఉండవు.
4. ఈ-వేలం తేదీల యొక్క స్లిప్ స్థితు ఐఆర్‌ఈఎమ్‌ఎస్ రదజాబ్జ కంచిని ఈ-ఆక్షన్ బిడింగ్ మామ్యూల్ నందు లభించును. (www.ireps.gov.in) పై విషయములను గమనించి తదనుగుణంగా వేలంలో పాల్గొనవలెను.

ఐఆర్‌ఈఎమ్‌ఎస్ పోర్టల్ ద్వారా జరుగు ఈ-వేలంలో ఎటువంటి సమస్యలు తలెత్తినచో సైట్స్ అథారిటీ వర్గం ఎటువంటి బాధ్యత కూలించదు. జప్తర్లు ఐఆర్‌ఈఎమ్‌ఎస్ దరఖాస్తు యొక్క (www.ireps.gov.in) పోర్టు పేజీలో ఎడమ వైపున గల మేనుగేమ్ బార్ ద్వారా లభ్యంగే సెంట్రల్ రిలీస్ యూజర్ మ్యాన్యుఅల్ నందు క్రిత్యలాగ చదవ వలసిందిగా మరియు ఈ-వేలం విధానం పూర్తైన తర్వాత ఆర్డర్ కొనుగోలు వేలంలో పాల్గొనదలచినంగాలు సూచించదగుతున్నారు.

ఎస్.సింగ్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్
A0215 విజయవాడ

సంబంధ పనులకు/సరఫరాలు/సర్వీసులకు, మరియు టెండరు రాక్సుమెంట్లు వెబ్‌సైట్‌లోనే కొరకు వెబ్‌సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# వ్యవసాయం, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు.. క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకోవాలి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వ్యవసాయం, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు.. క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ శివారు భూములకు సైతం పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో రబీ సాగునీరు వ్యవస్థపై జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, వ్యవసాయ, నీటిపారుదల, ఎలక్ట్రసిటీ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్లో రైతులకు సక్రమంగా సాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సాగునీరు పంపిణీ, వంతులు వారి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టరు తెలిపారు. ఇందుకు వ్యవసాయం, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు.. క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ శివారు భూములు రైతులకు అవసరం మేరకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. క్రాస్ బండ్లు, ఆయిల్ ఇంజిన్స్, కాలువల్లో పేరుకుపోయిన పూడికలు, గుర్రపు డెక్క తొలిగింపు వంటి పనులకు నిధులు మంజూరు అయ్యాయని ప్రతిపాదనలు పంపిన ప్రాంతాల అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాపై కెనాల్స్ టీమ్స్ ఏర్పాటు చేసుకుని నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానంగా రబీ సీజన్లో సాగు, తాగు నీటిని ఆన్వా. ఇతర ప్రయోజనాలకు నిబంధనలకు విరుద్ధంగా వినియోగించేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టరు స్పష్టం చేశారు. సాగునీటికి ఒత్తిడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు తెలిపారు. కాజులూరు, కరప, కాకినాడ గ్రామీణం, పెదపూడి, గొల్లప్రోలు, పిఠాపురం, సామర్లకోట, తొండంగి మండలాల అధికారులతో కలెక్టరు ఈ సందర్భంగా మాట్లాడి సాగునీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ కుమార్, ధవలేశ్వరం ఎస్ఈ జి. శ్రీనివాసరావు, డ్రైన్స్ ఈఈ కె.నుబ్బయ్య, పెద్దాపురం ఈఈ రాంగోపాల్, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య, ఉద్యోగం అనే అంశంలపై అవగాహన



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** యువత డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ఉన్నత విద్య, ఉద్యోగంకు ఎటువంటి బాటలు వేసుకోవాలనే అంశంపై ఆదికవి నన్నయ్య యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.ఎం.శ్రీరామరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు.బుధవారం

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో పి.ఆర్.డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ కెరియర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.ఆర్.కాలేజ్ ప్రిన్సిపల్ డా.బి.వి తిరుపాణ్యం,డా.ఎం.శ్రీరామ రాజు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ, కెరియర్ కౌన్సిల్ సెల్ ఇంచార్జి మల్లిక,అర్జున్, నాయక్,ఎకనామిక్స్ హెచ్ఓడి వెంకటేశ్వరావు,పబ్లిక్ పాలసీ డిపార్ట్మెంట్ పి.వి.వి.సత్యనారాయణ విజన్ యూత్ సేవా సంఘం అధ్యక్షుడు సి.హెచ్ చంటిబాబు విచ్చేసారు.ఈ అవగాహన కార్యక్రమంలో దాదాపు 120 మంది యువతి యువకులు పాల్గొన్నారు.విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్రం అధ్యక్షులతో ప్లానింగ్ మెటీరియల్ , సర్టిఫికెట్లు అందజేశారు.

# ఆల్బండజోల్‌తో నులి పురుగుల నివారణ చర్యలు

**పార్వతీపురం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** కెజిబివి హాస్టల్ విద్యార్థులకు ఫైలేరియా నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఫైలేరియా (బోదవ్యాధి) నివారణకు డిఇసి మాత్రలు వీటితో పాటుగా నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వైద్య సిబ్బంది వేయడం జరిగిందన్నారు. ఆపరిశుభ్ర ప్రదేశాలు , మురుగు నీరు ప్రదేశాల్లో ఫైలేరియా కారక దోమలు ఉంటాయని, అదేవిధంగా చేతులు పరిశుభ్రంగా లేకపోవడం , కలుషిత నీరు,ఆహారం ద్వారా కడుపులో నులి పురుగులు చేరే అవకాశం ఉంటుందని అవి రక్తహీనత కు కారణమవుతాయని ఆ రెండింటి నివారణకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ జగన్మోహనరావు సూచించారు. ఈరోజు కార్యక్రమంలో 2 సం పై బడిన వారందరికీ వేయడం జరిగిందని ఎవరైనా వేసుకోని వారుంటే సిబ్బంది వారిని గుర్తించి తదుపరి రెండు రోజులు ఈ కార్యక్రమం కొనసాగించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవిచంద్ర , ప్రిన్సిపాల్ ఉషారాణి , సిహెచ్ఓ శోభారాణి , సూపర్ వైజర్ పద్మావతి , ఆదిలక్ష్మి , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో... పునరావాస కాలనీలు

**విజయనగరం:** భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో ఆర్ & ఆర్ ప్యాకేజీ చెల్లించటంతో పాటు ఆధునిక వసతులతో కూడిన కొత్త ఊళ్లు నిర్మించింది. సుమారు రూ.30 కోట్లు కేవలం మౌలిక సదుపాయాల కల్పన కోసమే కేటాయించి ప్రత్యేక చర్యలు తీసుకుంది. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ప్రత్యేక చొరవతో విజయనగర ఆర్డీవో, భోగాపురం మండల స్థాయి అధికారులు నిర్వాసితులకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని అవసరాలను తీరుస్తున్నారు. ఆర్ & ఆర్ ప్యాకేజీలో పేర్కొన్న నిబంధనల మేరకు నిర్వాసితులకు సప్తపరిహారం చెల్లించటంతో పాటు, అన్ని రకాల వసతులతో కూడిన కాలనీలు నిర్మించటంలో జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిర్వాసితులను పలకరించిగా కాలనీల్లో జరిగిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**గూడెపువలస, లింగాలవలసల్లో కొత్త ఊళ్లు**

విమానాశ్రయం కోసం భూములు త్యాగాలు చేసిన బొల్లింకలపాలెం, రెల్లిపేట, మరడపాలెం, ముడసర్లపేట గ్రామస్థుల సౌకర్యార్థం అధికారులు కొత్తగా రెండు కొత్త ఊళ్లను నిర్మించారు. ఆధునిక సదుపాయాలతో కూడిన అన్ని రకాల వసతులను సమకూర్చారు. నిర్వాసితుల పూర్తిస్థాయి అంగీకారం మేరకు వారికి నచ్చిన విధంగా కాలనీలు నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. మరడపాలెం గ్రామానికి చెందిన 223 కుటుంబాలకు, ముడసర్లపేట గ్రామానికి చెందిన 33 కుటుంబాలకు పాలెపల్లి రెవెన్యూ పరిధిలోని లింగాలవలసలో 25 ఎకరాల్లో ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి ఆవాసం కల్పించారు. రెల్లిపేటకు చెందిన 65 కుటుంబాలకు, బొల్లింకలపాలెంకు చెందిన 55 కుటుంబాలకు గూడెపువలసలో 17 ఎకరాల పరిధిలో కాలనీ నిర్మించి పునరావాసం కల్పించారు. ఇటీవల కాలనీలకు తరలివచ్చిన నిర్వాసితుల సౌకర్యార్థం తాత్కాలికంగా ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ సేవలు అందుబాటులోకి వచ్చే వరకు వైద్య సేవలందించే నిమిత్తం రెండు కాలనీల్లో కూడా వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట**

గూడెపువలస, లింగాలవలస కాలనీల్లో రూ.30 కోట్లు వెచ్చించి విశాలమైన సీసీ రోడ్లు, మెయిన్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ అందమైన అప్రోచ్ రోడ్లు, పిల్లల సౌకర్యార్థం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మించారు. ప్రజల ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందమైన పార్కులు, కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాలు, గ్రామ దేవతల ఆలయాలను నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. తాగునీటి సదుపాయం నిమిత్తం ఓవర్ హెడ్ ట్యాంకులు, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇతర అవసరాల నిమిత్తం పోస్టాఫీసు, బిజినెస్ కాంప్లెక్సులు, పశు వైద్య శాలలు ఏర్పాటు చేశారు. కాలం చెల్లిన వారి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎత్తైన రక్షణ గోడ కలిగిన శ్మశాన వాటికలను కూడా ఏర్పాటు చేయటం గమనార్హం. చెత్త తరలింపు కేంద్రాలు, నిత్యం విద్యుత్ సరఫరా ఉండే విధంగా హైపవర్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లు, వివిధ ప్రార్థనా మందిరాలు ఏర్పాటు చేశారు.

**పూర్తిస్థాయిలో పరిహారం అందజేత**

ముందస్తు ఒప్పందం ప్రకారం నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించామని విజయనగరం ఆర్డీవో సూర్యకళ తెలిపారు. రెండు చోట్ల 376 కుటుంబాలకు ఆవాసం కల్పించామని పేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి అయిదు సెంట్ల స్థలం, రూ.9.20 లక్షల ఆర్థిక సహాయం అందించామన్నారు. అలాగే భూములు, ఇళ్లు, గుడిసెలు, పాకలు కోల్పోయిన వారికి ఆర్ & ఆర్ ప్యాకేజీ ప్రకారం అదనపు పరిహారం అందజేశామని వివరించారు. 376 కుటుంబాలకు చెందిన ఇళ్ల నిర్మాణాల కోసం రూ.34.59 కోట్లు చెల్లించినట్లు ఆర్డీవో పేర్కొన్నారు. నిర్వాసిత కుటుంబాలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి 30 టన్నుల వరకు ఉచితంగా ఇసుక సరఫరా చేశామని వివరించారు. ఉమ్మడి కుటుంబాలకు చెందిన నిర్వాసితులు కూడా అయిదేసి సెంట్ల స్థలం కేటాయించామని అయితే వారిలో ఒక్కరు నిర్మించిన ఇంటిలో అందరూ ఉంటున్నారని.. అందువల్ల అక్కడక్కడ ఖాళీ సైట్లు కనిపిస్తున్నాయని స్పష్టం చేశారు.

**మిగిలిన వారికీ పరిహారం ఇస్తాం...**

ప్రస్తుతం ప్యాకేజీలో కవర్ కాని వారికి కూడా సప్తపరిహారం అందజేస్తామని ఆర్డీవో సూర్యకళ స్పష్టం చేశారు. ఈ క్రమంలో సుమారు మరో 25 కుటుంబాల వరకు నిర్వాసితులు ఉన్నారని వారికి ఆర్థిక సాయం అందజేస్తామని వివరించారు. అలాగే గతలో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన వారిలో 19 మంది అనుకోకుండా మృత్యువాత పడ్డారని.. ఇప్పుడు వారి కుటుంబ సభ్యులకు సంబంధిత పరిహారం అందిస్తామని ఆర్డీవో స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ అందించే విషయంలో కోర్టు ఇచ్చే ఉత్తర్వులు మేరకు నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే వలస కార్మికుల సౌకర్యార్థం ప్రత్యేక స్థలం కేటాయించి జగనన్న కాలనీ మాదిరి ప్రత్యేక కాలనీ నిర్మిస్తామని చెప్పారు.

**నిర్వాసితుల ఉపాధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ**

నిర్వాసిత కాలనీలకు చేరుకున్న ప్రజలకు తక్షణ ఉపాధి కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ద్వామా పీడీని కాలనీలకు పంపించి ఉపాధి అవసరమైన వారిని గుర్తించి నివేదిక తయారు చేయమని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం నుంచే కొంతమందికి ఉపాధి హామీ పథకంలో భాగంగా స్థానికంగా పని కల్పించారు. కాలనీలకు సమీప ప్రాంతంలో వారికి జాబ్ కార్డులను అనుసంధానం చేసి స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**బలవంతం లేదు.. వారి అంగీకారంతోనే తరలించాం**

విమానాశ్రయం కోసం భూములు త్యాగం చేసిన వారిని బలవంతంగా తరలించలేదు. ప్రతి చర్య.. వారి అనుమతి, అంగీకారంతోనే చేశాం. ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి కాలనీలకు తరలించాం. తగిన గడువు ఇచ్చిన తర్వాతనే తరలింపు ప్రక్రియను చేపట్టాం. 2021లోనే పరిహారం చెల్లించాం. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్వాసితుల విజ్ఞప్తి మేరకు పలుమార్లు గడువు పెంచుతూ వచ్చాం. సంక్రాంతి తర్వాత కొత్త కాలనీలకు వెళ్లిపోతామని నిర్వాసితులే చెప్పారు. అయినా మరొక నెల గడువు ఇచ్చాం. కాలనీల్లో ప్రభుత్వం తరపున చేయాల్సిన అన్ని రకాల పనులను పూర్తి చేశాం. పరిస్థితులు అనుకూలించక అక్కడక్కడ నిర్వాసితులు ఇళ్లను సకాలంలో నిర్మించుకోలేకపోయారు. త్వరలోనే అన్నీ పూర్తవుతాయి. మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా ఇబ్బందులు లేవు.

**1) కాలనీలో సదుపాయాలు బాగున్నాయి...**

ఇక్కడికి నాలుగు రోజుల క్రితం వచ్చాం. కాలనీ చాలా పెద్దగా ఉంది. పెద్దపెద్ద రోడ్లు, వర్షపు నీరు, వాడుక నీరు పోవడానికి డ్రెయినేజీలు బాగా కట్టారు. పిల్లల చదువు కోసం పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు నిర్మించారు. అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం ఆలయాలను, ప్రార్థనా మందిరాలు నిర్మిస్తున్నారు. పిల్లలు ఆడుకోడానికి పార్కు కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ అందరికీ ఐదేసి సెంట్లు స్థలం ఇచ్చారు. ఇల్లు కట్టుకోడానికి రూ.9.20 లక్షల చొప్పున డబ్బులు కూడా అందజేశారు. మమ్మల్ని ప్రత్యేక వాహనాల ద్వారా ఇక్కడికి తీసుకొచ్చారు.

**2) అధికారులు బాగా సహకరించారు...**

ముందు చెప్పిన ప్రకారం అందరికీ భూమి ఇచ్చారు. ఇల్లు కట్టుకోడానికి డబ్బులు కూడా ఇచ్చారు. మమ్మల్ని ఇక్కడికి తీసుకురావటంలో అధికారులు, సిబ్బంది బాగా సహకరించారు. మాకు ఇక్కడ బాగానే ఉంది. పిల్లలకు బడి, అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి.

**3) ఇంటింటికీ కుళాయిలు పెట్టారు...**

మేము అందరి కన్నా నెల రోజుల ముందుగానే వచ్చాం. మేము వచ్చేటప్పటికే ఇక్కడ కరెంటు వేశారు. ఇంటింటికీ కుళాయిలు కూడా ఏర్పాటు చేసి ఉన్నాయి. మాకు అన్ని డబ్బులూ వచ్చేశాయి. ప్రస్తుతం అంతా బాగానే ఉంది. కొంతమంది ఇంకా ఇళ్లు కట్టుకుంటున్నారు. అందరి ఇళ్లూ అయిపోతే ఇంకా చాలా బాగుంటుంది.

# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి

**విజయనగరం:** విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడం ద్వారా, వారి భవిష్యత్తుకు ఒక మార్గం చూపాలని, ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. పాఠాల భోదనతోపాటు, కెరీర్ గైడెన్సు కూడా ఎంతో ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. విజయనగరం మండలం జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కలెక్టర్ సూర్యకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పది, ఎనిమిది, ఏడవ తరగతులను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యసనా స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు సాధించిన మార్కులు, వారి లక్ష్యాలపై ప్రశ్నించారు. ఎనిమిదో తరగతి నుంచి ట్యాబ్‌ల వినియోగాన్ని పరిశీలించారు. బైజూస్ కంటెంట్ ద్వారా జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, పరీక్షలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, ఆహార పదార్థాలను రుచిచూశారు.

**పాఠాల పునఃశ్చరణ ఎంతో ముఖ్యం**

నేర్చుకున్న పాఠ్యాంశాలను పదేపదే పునఃశ్చరణ చేయడం చాలా ముఖ్యమని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. రెండుమూడు సార్లు పాఠాలను బాగా చదివినప్పుడే, అంశాలు గుర్తుంటాయని చెప్పారు. ప్రతీ సబ్జెక్టులో కనీసం 90శాతం మార్కులను సాధించేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతీ విద్యార్థి తప్పనిసరిగా ట్యాబ్‌లను బడికి తీసుకువచ్చేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. బైజూస్ పాఠాలు వారికి ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలుసుకోవాలని, విద్యార్థులు ఎక్కువ టెస్టులను రాసేలా ప్రోత్సహించాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉద్యోగాలే కాకుండా, స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా కూడా అభివృద్ధి సాధించవచ్చునని సూచించారు.

**భాషా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి**

భాషా నైపుణ్యాన్ని పెంచుకొనేందుకు విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. దీనికోసం చిన్నచిన్న ఆంగ్ల కథల పుస్తకాలు, ఆంగ్ల దినపత్రికలను చదవాలని సూచించారు. ఆంగ్లంలో ఒకరితో ఒకరు మాట్లాడాలన్నారు. అలాగే ప్రతీరోజూ కొద్దిపాటి సమయం లైబ్రరీలో గడపాలని, అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి సమకాలీన అంశాలను తెలుసుకోవాలని చెప్పారు. కేవలం పుస్తకాంశాలకే పరిమితం కాకూడదని సూచించారు. డిక్షనరీ వాడకం అలవాటు చేసుకొని, కొత్త పదాలకు అర్థం తెలుసుకోవాలని అన్నారు. ఉన్నత చదువు చదవడానికి ఇప్పుడు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, విద్యారుణాలను కూడా పొందవచ్చునని చెప్పారు.

**సభీపై దృష్టి పెట్టాలి**

సభి గ్రూపులపై దృష్టిపెట్టి వివిధ అంశాలను విద్యార్థులకు బోధించాలని, ఉపాధ్యాయులను, వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆడపిల్లలు కూడా కనీసం డిగ్రీ వరకు చదువు కొనసాగించేలా వారిని చైతన్య పరచాలన్నారు. బాలికల వయసు కనీసం 21 ఏళ్లు దాటేవరకు వివాహం చేసుకోవద్దని సూచించారు. హీమోగ్లోబిన్ పరీక్షలను తరచూ నిర్వహిస్తూ, అవసరమైన వారికి మందులను సరఫరా చేయాలన్నారు. ప్రతీఒక్కరికీ శారీక ధారుఢ్యం చాలా అవసరమని, సూర్యనమస్కారాలు చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, మానసిక ఏకాగ్రత వృద్ధి చెందుతుందని సూచించారు.

**ఓటుకు ఆధార్ ను అనుసంధానించాలి**

ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను శతశాతం పూర్తి చేయాలని, బిఎల్‌ఓలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో ఓటర్ల సవరణ ప్రక్రియ, ఆధార్ అనుసంధానం, కొత్త ఓటర్ల నమోదు, ఎంఎల్‌సి ఓటర్ల చేర్పింపుపై బిఎల్‌ఓలను ప్రశ్నించారు. 6 బి ద్వారా ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను ప్రతీగ్రామంలో శతశాతం పూర్తి చేయాల్సిన బాధ్యత బిఎల్‌ఓలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. చనిపోయిన వారిని, వివాహం చేసుకొని గ్రామం నుంచి వెళ్లిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగించి, కొత్త ఓటర్లు, కొత్తగా వివాహం అయి గ్రామానికి వచ్చిన వారి పేర్లను ఎప్పటికప్పుడు చేర్చిస్తూ, ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సర్వటనలో ఎంఆఓ విజయలక్ష్మి, పాఠశాల హెచ్ఎం ఈవు విజయకుమార్, ఉపాధ్యాయులు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళా వాయిదా

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సాలూరు నిర్వహించ తలపెట్టిన జాబ్ మేళా వాయిదా పడిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 17వ తేదీన జాబ్ మేళా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, అయితే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున వాయిదా వేయడం జరిగిందని అన్నారు. తదుపరి నిర్వహించే జాబ్ మేళా తేదీలను ఎన్నికల అనంతరం ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

# రెడ్ క్రాస్ భవన్‌లో నాగుపాము హల్చల్

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ భవనంలోకి అనుకోని అతిథిలా బుధవారం ఉదయం ఓ కోడె నాగు ప్రవేశించి, హల్చల్ చేసింది. దానితో అక్కడ ఉన్న పిల్లలు, వృద్ధులు, పనివారు హడలిపోయారు. వారి కేకలకు నాగు పాము కంగారుపడి, అక్కడ ఉన్న ఒక వాషింగమెషిన్ లో దూరి తలదాచు కొంది.

విషయం గ్రీన్ మెర్సీ స్పేక్ హెల్ప్ లైన్ కి కొందరు చేరవేశారు.గ్రీన్ మెర్సీ, సేవ్ స్పేక్ సొసైటీ రెస్క్యూ బృందాలు హుటాహుటిన అక్కడకుంచేరుకున్నాయి. గ్రీన్ మెర్సీ సీఈఓ., ఆ కోడె నాగుని బ్యాగ్ అండ్ పైప్ టెక్నిక్ ద్వారా

దాకచక్కంగా బంధించారు. అనంతరం అక్కడి వారికి పాములపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విషయం అటవీ శాఖకి తెలియజేసిన అనంతరం ఆ పాముని సమీప అటవీ ప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టి,పునరావాసం కల్పించారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు స్పేక్ రెస్క్యూ బృందాల్ని అభినందించారు.

# వాట్సాప్ లో సరికొత్త ఫీచర్ 'కెప్ట్ మెసేజ్' ఫీచర్

**న్యూఢిల్లీ:** చేతిలో స్మార్ట్‌ఫోన్.. అందులో వాట్సాప్.. ఈ రెండూ లేనివారు ఇప్పుడు టార్గెట్‌లైటు వేసి వెతికినా కనిపించరు. ఈ ఇన్‌స్టెంట్ మెసేజింగ్ యాప్‌ను వాట్సాప్ (తరచూ అప్‌డేట్ చేస్తూ సరికొత్త ఫీచర్లను జోడిస్తోంది. ఇప్పుడు 'కెప్ట్ మెసేజెస్' పేరుతో మరో నయా ఫీచర్‌ను తీసుకొచ్చింది. 'డబ్ల్యూ ఏబీటా ఇన్ఫో'ప్రకారం.. కొన్ని నిర్దిష్ట సందేశాలు డిసప్పియర్ కాకుండా ఉండడంతో పాటు గ్రూప్ చాట్‌లోని ప్రతి ఒక్కరికీ, ఎప్పటికీ అవి కనిపించాలనుకునే వారికి ఈ 'కెప్ట్ మెసేజ్' ఫీచర్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులోని చాట్‌లు డిసప్పియర్ సమయం ముగిసినా డిలీట్ కావు. అయితే, ఈ మెసేజ్‌లపై గ్రూపు సభ్యులందరికీ నియంత్రణ ఉంటుంది. ఎవరైనా, ఎప్పుడైనా వీటిని డిలీట్ చేయవచ్చు. చాట్ ఇన్‌ఫోలో 'కెప్ట్ మెసెజెస్' కనిపిస్తుంది. ఇందులో ఎవరైనా డిసప్పియరింగ్ మెసేజ్‌లను ఉంచనప్పుడు, గడువు ముగిసినా ఆ మెసేజ్ డిలీట్ కాదు. భవిష్యత్తులో ఈ సందేశాలను చూడాలనుకున్నప్పుడు 'కెప్ట్ మెసెజెస్' ఫీచర్ ఉపయోగపడుతుంది.

**'స్టార్డ్ మెసెజెస్' అప్డేట్**

ఈ కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చాక.. డిసప్పియరింగ్ చాట్‌లలో మెసేజ్‌లను 'స్టార్డ్ మెసేజ్'లుగా సెలక్ట్ చేసి అప్డేన్ వాట్సాప్ నిలిపివేస్తుంది. కెప్టె మెసేజెస్ ఫీచర్ వస్తే ఇక దానితో పని ఉండదు కాబట్టి 'స్టార్డ్ మెసెజెస్' ఫీచర్‌ను తొలగిస్తుంది. ఈ సరికొత్త ఫీచర్ అందుబాటులో ఉందో, లేదో తెలుసుకునేందుకు గ్రూప్ చాట్‌ను ఓపెన్ చేసి గ్రూప్ నేమ్‌పై ట్యాప్ చేస్తే 'కెప్ట్ మై మెసేజెస్' సెక్షన్ కనిపిస్తుంది. అక్కడ గ్రూప్ సభ్యులు సేవ్ చేసిన మెసేజ్‌లు ఎవరూ డిలీట్ చేయనంత వరకు కనిపిస్తాయి.

**ప్రస్తుతం ఎవరికి?**

కెప్ట్ మెసెజెస్ సెక్షన్ ప్రస్తుతం ఎంపిక చేసిన బీటా టెస్టర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. అంటే వాట్సాప్ బిజినెస్ లేదిస్ట్ వెర్షన్ (v2.23.4.10)కు అప్‌గ్రేడ్ అయిన వారికే ఈ ఫీచర్ ప్రస్తుతానికి అందుబాటులో ఉంది. త్వరలోనే కొత్త యూజర్లకు కూడా అందుబాటులోకి రానుంది. కాబట్టి ఈ ఫీచర్ కనిపించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.ట్రాన్స్‌క్రిప్షన్ ఫీచర్‌ను తీసుకురాబోయున్నట్టు వాట్సాప్ ఇటీవల హింట్ ఇచ్చింది. పెద్ద ఆడియో మెసేజ్‌లను ఇది టెక్ట్ మెసేజ్‌గా కన్వర్ట్ చేస్తుంది. అలాగే స్టేటస్‌లో ఎమోజి రియాక్షన్ ఫీచర్, ప్రైవేట్ ఆడియన్స్ వంటి ఫీచర్లను కూడా వాట్సాప్ తీసుకొచ్చింది.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ గుర్తింపు కార్డులు పంపిణీ

**రాజవొమ్మంగి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోంది. బుధవారం భీమిలి, అనందపురం, తగరపువలస ప్రాంతాల్లోని జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజేఎఫ్ కొత్త సభ్యత్వం తీసుకోవడం, కార్డుల రెన్యువల్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు జి. శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి.రంగధామం,ఇతర జర్నలిస్టులు ఎల్.గణపతిరావు,జి. కె.జయంత్, ఆర్.నూకేష్ పాల్గొన్నారు.

# ఎం.ఎల్.సి ఎన్నికకు జోనల్ అధికారుల నియామకం

**విజయనగరం:** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి రూట్ అధికారులను, జోనల్ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎ. సూర్య కుమారి ఒక ప్రకటన లో తెలిపారు. మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లను రూట్ ఆఫీసర్స్ గానూ, జిల్లా అధికారులను జోనల్ అధికారులుగానూ నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసారు. జోనల్ అధికారులు వెంటనే సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలనీ ఆదేశించారు. మార్చ్ నెల 10, 11 తేదీలలో వారి పరిధి లో నున్న పోలింగ్ బూత్ లను తనిఖీ చేసి 12 వ తేదీన నివేదిక సమర్పించాలని సూచించారు. 13 వ తేదీన ఎన్నిక నిర్వహించనున్నందున 12 వ తేదీ నాటికే పోలింగ్ సిబ్బంది, మెటీరియల్ చేరుకొని పోల్ ఏర్పాట్లను గావించేలా జోనల్ అధికారులు చూడాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ప్రతి గంట గంటకు పోల్ స్టేటస్ పై నివేదిక సమర్పించాలని, అవాంచనీయ సంఘటనలు జరిగితే వెంట వెంటనే తగు చర్యలు తీసుకుంటూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జోనల్ అధికారులంతా శిక్షణకు హాజరై నిబంధనలను గుర్తించాలని అన్నారు.

# యువ టూరిజం క్లబ్ ద్వారా పర్యాటక అభివృద్ధి

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రతి క్షేత్రక కార్యక్రమం యువ టూరిజం క్లబ్ ల ఏర్పాటులో భాగంగా, శ్రీకాకుళం జిల్లాలో క్లబ్ ఏర్పాటు చేస్తున్నారు .ఈ సందర్భంగా, శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నారాయణరావు అధ్యర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల సహకారంతో యువ టూరిజం క్లబ్ ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుధవారం నాడు ఎంపిక చేసిన విద్యార్థులతో టూరిజం క్లబ్ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. నడిమింటి నారాయణ రావు జిల్లా పర్యాటక అధికారి మాట్లాడుతూ ఈ క్లబ్ లు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రదేశాల గురించి మరింత ప్రచారం చెయ్యడం ప్రధాన ఎజెండాగా పనిచేస్తాయని , ఇందుకోసం క్లబ్ సభ్యులకు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రదేశాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన తర్ఫీదును అందిస్తామని అన్నారు . యార్లగడ్డ గీతాక్రిశాంత్ టూరిజం కౌన్సిల్ సభ్యురాలు మాట్లాడుతూ ,తర్ఫీదు పొందిన క్లబ్ సభ్యులు.. తదుపరి టూరిజం ద్వారా ఉపాధి పొందే అవకాశమూ ఉంది. ఇలాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యర్యంలోని మంత్రిత్వ శాఖ క్రికారం చుట్టగా.. ఇప్పటికీ దేశంలో పలు చోట్ల మెరుగైన ఫలితాలు సాధించే దిశగా తమ కార్యకలాపాలను యువ టూరిజం క్లబ్బులు విస్తరిస్తున్నాయని అన్నారు . వావిలపల్లి జగన్నాధ నాయుడు అడనపు కన్వీనర్ ఇంటాక్ ప్రసంగిస్తూ బృహత్తర లక్ష్యంతో శ్రీకాకుళం జిల్లాలో భాద్యతలు తీసుకున్న యువ టూరిజం క్లబ్ సభ్యులు.. జిల్లా పర్యాటక ఉనికి పాటుపడాలని . జిల్లాలో వృద్ధి లేక మరుగున పడిపోతున్న ఎన్నో పర్యాటక ప్రదేశాలు.. ఈ యువ టూరిజం క్లబ్ ల ప్రచారం ద్వారా అభివృద్ధిలోకి లోకి వస్తే అదే అసలైన విజయం అని కాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ తమ కళాశాలలో యువ పర్యాటక క్లబ్ ఏర్పాటుకావడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి ఉజ్జల్ మరియు వావిలపల్లి వెంకటప్పల నాయుడు మేనేజర్ సెట్ శ్రీ, శ్రీమతి ప్రతిష్ట కళాశాల టూరిజం అధికారి ,ఎన్ .చిన్నారావు చరిత్ర అధ్యాపకులు మరియు కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# జీజీనగర్ దగ్గర పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్

**హైదరాబాద్:** విశాఖ నుంచి హైదరాబాద్ వస్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ బుధవారం తెల్లవారు జామున పట్టాలు తప్పింది. హైదరాబాద్ నగర శివారులోని బీబీనగర్ దగ్గర గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో ప్రయాణికులు భయాందోళనకు లోనయ్యారు. ఎస్5 బోగీని వదిలి గోదావరి ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ వెళ్లింది. ఉదయం 5.30 నుంచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైలు వేగం తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా.. గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. భువనగిరి, బీబీనగర్, ఘటకేసర్ స్టేషన్లలో పలు రైళ్లను నిలిపేయాల్సి వచ్చింది. ఘటనపై రైల్వే అధికారులు విచారణ జరుపుతున్నారు.విశాఖపట్నం, హైదరాబాద్ మధ్య గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) రాకపోకలు సాగిస్తుండే విషయం తెలిసిందే. విశాఖలో సాయంత్రం 5.20కి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6.15కు నాంపల్లి స్టేషన్‌లో గమ్య స్థానానికి చేరుకుంటుంది. సికింద్రాబాద్‌కు తెల్లవారుజామున 5.15కి చేరుకునే ఈ రైలులో కొన్ని వందల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.ఇటీవల కిరండోల్ పాసెంజర్ రైలుకు పెను ప్రమాదం తప్పిన సంగతి తెలిసిందే. జనవరి 17న ఉదయం 9.40 గంటల సమయంలో అరకు సెక్షన్ పరిధిలోని శివలింగాపురం రైల్వే స్టేషన్ సమీపంలో గల ఏడో నంబర్ టన్నెల్ వద్ద ఈరైలు పట్టాలు తప్పింది. వెనుక నుంచి ఆరో బోగీ చక్రాలు పట్టాలు తప్పగా.. చివరిలో ఉన్న రెండు విస్టాడోమ్ కోచ్‌లు టన్నెల్‌లోనే ఉండిపోయాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురై బోగీల నుంచి కిందకు దిగిపోయారు.రైల్వే ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు. పట్టాలు తప్పిన ఆరో బోగీ నుంచి వెనుక గల బోగీల్లోని ప్రయాణికులను ముందున్న 11 బోగీల్లోకి మార్చారు. ఈ 11 బోగీలతో రైలు ముందుకు కదిలింది. మధ్యాహ్నం రెండు గంటలకు రైలు అరకులోయ చేరుకుంది. దీంతో కిరండోల్ వరకూ వెళ్లాల్సిన పాసెంజర్‌ను అరకు వరకే పరిమితం చేశారు.

# ఫ్రీ స్కూల్‌ను ప్రారంభించిన పేడాడ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్టణం మాధవధార శంకర్ నగర్ లో వైసిపి రాష్ట్ర సీనియర్ నాయకురాలు పేడాడ రమణి కుమారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులని , విద్య పై పిల్లల శ్రద్ధ చూసి మంచి ఉన్నత స్థితికి చేరాలా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైజ్ఞ రైట్స్ కమిషన్ సభ్యుడు గొండు.సీతారాం ,51 వ వార్డు కార్పొరేటర్ రొయ్య వెంకటరమణ ,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్,తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం మంచిగా పెట్టండి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మంచిగా పెట్టాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. బుధవారం పార్వతీపురం మున్సిపాలిటీలోని కొత్తవలస లో గల కెపిఎం మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ వై.అప్పలనాయుడును, మధ్యాహ్న భోజన నిర్వాహకులను కలిసిన జనసేన పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, సిరిపురం గౌరీ శంకర్, ఉర్లాపు శంకరావు తదితరులు పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు చక్కని ఆహారం అందించాలన్నారు. ఉడికిన అన్నంతోపాటు శుచి, శుభ్రత ఉన్న ఆహారాన్ని అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తాజా కూరగాయలు, వేడి వేడి ఆహార పదార్థాలను అందిస్తాలన్నారు. అలాగే వంటలపై మూతలు పెట్టడం, పరిశుభ్రమైన తాగునీటిని అందివ్వటం, పరిసరాల పరిశుభ్రత పాటించటం తదితర వాటిపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇటీవల మక్కువ మండలం కోన గ్రామంలో పాఠశాలలో జరిగిన తప్పిదం జరగకూడదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉందంటూ ఆరా తీశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ వై. అప్పలనాయుడు, ఇన్చార్జ్ టీచర్లు మాట్లాడుతూ మెనూ ప్రకారం క్రమం తప్పకుండా పాఠశాల విద్యార్థులకు చక్కగా భోజనాలు పెడుతున్నామన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు మాట్లాడుతూ జీతాలు బిల్లులు రావడం ఆలస్యం అవుతున్నాయన్నారు. అలాగే మంచి బియ్యాన్ని సరఫరా చేయాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మధ్యాహ్న భోజనం నిర్వాహకుల వేతనాలు పెంచి, కనీస వేతనాలు ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యార్థులు భోజనం కోసం మంచి బియ్యాన్ని సరఫరా చేయాలన్నారు. బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# పట్టణ పార్కింగ్ పై దృష్టి సారించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో పెరుగుతున్న వాహనాలు, వాటి పార్కింగ్ పై దృష్టి సారించాలని మునిసిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రహదారి భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో అపార్టుమెంట్లు, వాణిజ్య భవనాలు నిర్మాణం పటిష్టంగా పర్యవేక్షించాలన్నారు. పట్టణ ప్లానింగ్ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అపార్టుమెంట్లు, వాణిజ్య భవనాలు నిర్మాణంలో నిబంధనల మేరకు సెట్ బ్యాక్ స్థలం వదిలి పెట్టాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న నిర్మాణాలను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రహదారులపై ప్రమాదాలు, గొలుసు దొంగతనాలు, ఇతర విషయాలను పరిశీలించుటకు సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పట్టణం విస్తరిస్తుందని అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రహదారి భద్రతా అవగాహన సదస్సులలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పైన అవగాహన

కల్పించాలని ఆయన సూచించారు..పోలీసు సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 108 బ్లాక్ స్పాట్ లు గుర్తించడం జరిగిందన్నారు. 263 సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని అందులో పార్వతీపురం పట్టణంలో 73 అవసరమని చెప్పారు. పార్వతీపురం పట్టణంలో మొదటి విడతలో కనీసం 25 అవసరం ఉందని ఆయన అన్నారు. జిల్లా రవాణా అధికారి సి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన 8 మంది లైసెన్సులు సస్పెన్షన్ చేసామని, అపరాధ రుసుం విధిస్తున్నామని చెప్పారు. జనవరిలో 37 ప్రమాదాలు జరిగాయని, 15 మంది మృత్యువాత పడ్డారని ఆయన చెప్పారు. పార్వతీపురం రూరల్, కొమరాడ, సీతానగరం, పాలకొండ, బత్తిలి ప్రాంతంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు. జిల్లా ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారి ఎం.జేమ్స్ మాట్లాడుతూ పార్వతీపురం కొత్తవలస స్టై ఓవర్, ఇతర రహదారులపై ఉన్న గుంతలను త్వరలో మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. రవాణా అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రమణ మాట్లాడుతూ పట్టణానికి బై పాస్ రోడ్డు అవసరమని, 1935 సంవత్సరంలో నిర్మించిన సీతానగరం, కొటిపాం బ్రిడ్జిల పరిస్థితి పరిశీలించాలని కోరారు. మూడు విడతల్లో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించింది. కూనేరు వద్ద సమీకృత చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి రవాణా శాఖ నిర్వహించుటకు కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా. ఓ.దిలీప్ కిరణ్, పాలకొండ డి.ఎస్.పి కృష్ణా రావు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాయి, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎం.వినోద్, మునిసిపల్ కమీషనర్ జె. రామ అప్పల నాయుడు, రవాణా శాఖ అధికారి ఎం. శశి కుమార్, ఏ.ఓ సీతారాం, ఐ రాడ్ మేనేజర్ ఎం. శ్రీధర్, ఇతర రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

58వ గుల్లలపాలెం లో గెడ్డ ఆధునిక రణ కోసం మరియు స్థానిక సమస్యలు కోసం ప్రజలు తో చర్చిస్తున్న MLA గణబాబు గారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు,వార్డు నాయకులు పాల్గొన్నారు. **గాజువాక, (విశాఖ సమాచారమ్)**

## జిఆర్‌కె యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** బుధవారం 40వ వార్డు పరిధి సింధియా న్యూ కాలనీలో గల గాంధీ గ్రాం క్రీడా మైదానంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ మరిడిమాంబ విన్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ జిఆర్‌కె యూత్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రినాథ్ 40వ వార్డు కార్పొరేటర్ గుండవు నాగేశ్వరరావు 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ 63వ వార్డు ఇన్చార్జ్ పిలక రాము వార్డు అధ్యక్షులు సోమాధుల సురేష్, వరపల మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. పీరు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ అంటే ఈ గ్రౌండ్ నుండే మొదలైందని చిన్నప్పుడు ఈ గ్రౌండ్కి వస్తే మనసు ప్రశాంతతో పాటు ఎంతో ఉల్లాసంగా ఉండేదని ఏ క్రీడతోనైనా యువత మంచి భవిష్యత్తును సాధించాలని కోరారు.

18వ తేదీ మహాశివరాత్రి రోజు ఫైనల్ మ్యాచ్ కు పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, విశాఖ డైరీ చైర్మన్ ఆదారి ఆనంద్ కుమార్ గారులి ముఖ్య అతిథిగా సాయంత్రం 4 గంటలకు విచ్చేస్తున్నారని తెలిపారు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు శరగదం సతీష్, హరీష్, రాజబాబు, తేజ, సాయి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, జమర్లాల నెహ్రూ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో బుధ, గురువారాల్లో జేసాప్ అనుబంధ సంస్థ పరవాడ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మాసిటీ, రాంకీ ఫౌండేషన్ సంయుక్త సౌజన్యంతో రొంగలి కారు నాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా"శ్రీకాంత్ తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన లోగోను మంగళవారం రాంకీ ఫౌండేషన్ కార్యాలయంలో విశాఖ ఫార్మా సిటీ లైనింగ్ ఏఈఎం రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. పోటీల్లో గెలుపొందే విజేతలకు సంబంధించిన బహుమతులను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల జర్నలిస్టులు పాల్గొంటారని తెలిపారు. విశాఖ జిల్లా నుండి వెట్ వారియర్స్, వెట్ టైగర్స్, పెందుర్తి జేసాప్ , గాజువాక జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్, గాజువాక జేసాప్, అనకాపల్లి జిల్లా నుండి పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అనకాపల్లి జర్నలిస్ట్ క్రికెట్ టీం మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే జట్లకు సంబంధించిన డ్రా జాబితాను క్రీడాకారుల సమక్షంలో ఆయన విడుదల చేశారు. విశాఖఫార్మా సిటీ ఎండి డా"పి.పి. లాల్ కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ టోర్నమెంట్ను ప్రారంభిస్తారని తెలిపారు. నిత్యం పని ఒత్తిడితో సతమత మయ్యే జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలు జర్నలిస్టులకు ఆరోగ్య రీత్యా ఎంతో దోహదపడతాయని జర్నలిస్టులు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని రామ్కి డిప్యూటీ హెడ్ శ్రీకాంత్ కోరారు. టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు, పోటీలు జరుగు సమయంలో భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జెసిఫా అధ్యక్షులు సిహెచ్ లోకేష్ కార్యదర్శి ఎండి రాజా మరియు క్రికెట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ముద్రణా సంస్థలు ఎన్నికల నిబంధనలు పాటించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అన్నారు. బుధవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ప్రింటింగ్ ప్రెస్ యాజమానులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కరపత్రాలు, పోస్టర్ల ముద్రణ , ప్రచురణ చేసే ప్రింటింగ్ ప్రెస్ యజమానులు కేంద్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. కరపత్రాలు, పోస్టర్ల ముద్రణ, ప్రచురణ చేసే ముందు పోటీలో ఉన్న అభ్యర్థి ఆధార్ కార్డ్, సెల్ఫ్ డిక్లరేషన్, ఇద్దరు సాక్షుల సెల్ఫ్ డిక్లరేషన్ ను ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తప్పనిసరిగా తీసుకోవాలని డిఆర్వో సూచించారు. మల్టీగ్రాఫ్ ఎన్నికల కరపత్రం, బిల్లు, స్లిప్‌కార్డులు, పోస్టర్ ముందు భాగంలో ప్రింటర్ పేరు, చిరునామా తప్పనిసరిగా ఉండాలన్నారు. రాజధానిలో ముద్రించే కరపత్రాలు, పోస్టర్లను ప్రింట్ చేసే యజమాని అభ్యర్థి డిక్లరేషన్, ప్రింట్ చేసిన కరపత్రాలు, పోస్టర్ల కాపీలను ప్రధాన ఎన్నికల అధికారికి వివరాలను సమర్పించాలని తెలిపారు. జిల్లాలో ప్రింట్ చేసే ప్రింటర్లు స్థానిక జిల్లా మేజిస్ట్రేట్ కు వివరాలను సమర్పించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన ప్రింట్ యజమానికి అరు నెలల జైలు, జరిమానా లేదా రెండు విధించబడుతుందని పేర్కొన్నారు. ముద్రించిన కరపత్రాలు, పోస్టర్ల నాలుగు కాపీలను ప్రింటింగ్ యజమాని సెల్ఫ్ డిక్లరేషన్ ను ప్రింట్ చేసిన పది రోజులలోపు ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపాలన్నారు. పంపని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రింట్ చేసిన మెటీరియల్ కాపీ,కరపత్రాల కాపీల సంఖ్య, ప్రింటింగ్ ధర వివరాలను ప్రధాన ఎన్నికల అధికారి సూచించిన ప్రొఫార్మాలో ప్రింటర్ సంతకం చేసిన డిక్లరేషన్ అందజేయాలన్నారు. ప్రింటింగ్ ప్రెస్ ద్వారా అందిన ఎన్నికల పోస్టర్లు, కరపత్రాలను జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల అవరణలో ప్రదర్శిస్తామని తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించిన ప్రింటింగ్ ప్రెస్ యజమానులపై సెక్షన్ 127-A ప్రకారం జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనా అధికారి ఆర్. ఉమామహేశ్వరరావు, ప్రింటింగ్ ప్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నకాంటీన్ కు భారీ విరాళం

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజలకు కడుపు నిండా పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో గత 100 రోజులకు పైగా నిరాటంకంగా సాగుతున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహకారం అందిస్తూ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు స్వర్గీయ డా. యార్లగడ్డ శ్రీకృష్ణ మూర్తి మరియు వారి సతీమణి కీ.శే.కస్తూరి జయంతి సందర్భంగా అమెరికాలో నివసించే వారి కుమారుడు యార్లగడ్డ భార్గవ్ రామ్ 10 రోజుల పాటు అన్న వితరణ చేయడానికి లక్ష రూపాయల విరాళాన్ని నరేంద్ర వర్మకి అందజేశారు..ఈ సందర్భంగా భార్గవ్ రామ్ మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న నరేంద్ర వర్మ కృషి అభినందనీయమని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నిజంగా చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మా వంతు సహకారం అందించాలని పది రోజుల పాటు మా తల్లిదండ్రుల పేరు మీద పేదలకు అన్న వితరణ చేయడం జరుగుతుంది అని అన్నారు..ముందుగా నరేంద్ర వర్మ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది మరియు తెలుగుదేశం నాయకులతో కలిసి ఆ దంపతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తదనంతరం అన్న క్యాంటీన్ నందు దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు. పేద ప్రజల ఆకలి తీర్చాలనే తన ఆశయసాధనకు తమ వంతు సహకారం అందిస్తూ ఇంత భారీ విరాళం అందించిన దాతలకు చిరు సత్కారం చేసి ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

**విజయనగరం:** ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 20 నుండి మార్చ్ 7 వ తేదీ వరకు, జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 26 నుండి మార్చ్ 7 వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు తెలిపారు. ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు పూటల ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఎలాంటి అవాంతరాలు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. బుధవారం ఆయన ఛాంబర్ లో ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

జిల్లాలో 97 కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలనీ , అదే విధంగా 144 సెక్షన్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవెన్యూ అధికారులకు సూచించారు. కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులకు, అత్యవసర మందులతో ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారికి సూచించారు. పరీక్ష ప్రారంభానికి అర్ధ గంట ముందు నుండే విద్యుత్ సరఫరా తప్పకుండా ఉండాలని, పరీక్ష పూర్తి అయ్యేవరకు నిరంతర సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాలలో విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా బస్సు లను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్.టి.సి అధికారులకు ఆదేశించారు.

ఆర్.ఐ.ఓ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ పరీక్షల కోసం 3 ఫ్లైయింగ్ స్క్వాడ్లను , జిల్లాలో 7 స్టోరేజ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని , పరీక్షల నిర్వహణ కు రెవ్యూ , పోలీస్ అధికారుల సహకారం అవసరం ఎంతైనాఉందని, అందరూ సహకరించాలని కోరారు. ఆర్.ఐ.ఓ కార్యాలయం లో ఒక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా సమాచారం కోసం 08922 237988 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

సమావేశం లో పోలీస్, ఆర్.టి.సి, విద్యుత్ శాఖల అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు ఎం. ఆదినారాయణ, ప్రిన్సిపాల్ జగన్నాధ రావు, ప్రిన్సిపాల్, రామకృష్ణ బొటనీ జే.ఎల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల సంచారంపై ప్రజలకు అవగాహన

**పార్వతీపురం/ బలిజిపేట, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఏనుగుల సంచారం అంశంలో ప్రజలకు అవగాహన కల్పించుటకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా అటవీశాఖాధికారి జ ఏ పి ప్రసూన తెలిపారు. మంగళవారం బలిజిపేట మండలం చల్లం పేటలో ఏనుగుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. అటవీశాఖ అధికారులు ఇందులో పాల్గొని జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏనుగులు ఉన్న వివరాలు తెలిపారు వాటి స్థావరాల వద్దకు వెళ్ళవద్దని, వాటి ఉనికిని అటవీ శాఖ సిబ్బంది తెలియజేస్తారని సహకరించాలని కోరారు . ఏనుగులను టీజ్ చేయరాదని ఆమె పిలుపునిచ్చారు. వాటి నుండి సురక్షితంగా ఉండేందుకు ప్రజలందరూ తగిన అవగాహన పొందాలని సూచించారు.

## నేటి నుండి హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లు అమర్చాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వాహనాలకు హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లు ఈ నెల 16వ తేదీ నుండి అమర్చుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. 2013 సంవత్సరం తర్వాత రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు విధిగా "హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లు" ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన రహదారి భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహన యజమానులు, వాహన డీలర్లు, ఫైనాన్సియర్లు వాహనం నంబరు ప్లేటు పొందుటకు ముందస్తుగా "ఈ-ప్రగతి" వెబ్ పోర్టల్ (https://aprtaciti-zen.epragathi.org/!/Hsrpbookingslot) ఉపయోగించి, వాహన రిజిస్ట్రేషను సంఖ్యను నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నంబరు ప్లేట్లు అమర్చుటకు అనుకూలమైన తేదిని, నంబరు ప్లేట్లు రవాణాశాఖ కార్యాలయం వద్దనా లేక ఇంటివద్దనా అనే విషయాలను పొందుపరచ వచ్చని ఆయన వివరించారు. ఇందుకు నిర్ణీత రుసుము చెల్లించాలని ఆయన చెప్పారు. ఎంపిక చేసుకున్న తేదీ నాటికి " హై సెక్యూరిటీ నంబరు ప్లేట్లు" తయారుచేసి, బిగింపుకు సిద్ధంగా ఉన్నట్లు సెల్ ఫోన్ కు సందేశం వస్తుందని పేర్కొన్నారు.

జిల్లాలో 2013 సంవత్సరం తరువాత రిజిస్టర్ అయిన ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు ఈ నెల 25వ తేదిలోగా హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ ను అమర్చుకోవాలని ఆయన అన్నారు. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ పై రవాణా శాఖ తనిఖీలు నిర్వహించి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలకు అపరాధ రుసుం విధించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

### షియోమీ ఇండియా, సౌరవ్ గంగూలీ ఫౌండేషన్ మరియు CRY భాగస్వామ్యముతో తన BackToSchool చొరవ కార్యక్రమాన్ని ప్రారంభించింది

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** ఇండియాలో అగ్రగామి స్మార్ట్ ఫోన్ మరియు స్మార్ట్ టీవీ బ్రాండ్ అయిన షియోమీ, సౌరవ్ గంగూలీ ఫౌండేషన్, మరియు CRY భాగస్వామ్యముతో తన BackToSchool చొరవత్వ చొరవ కార్యక్రమాన్ని ఈ రోజున ప్రకటించింది. హయ్యర్ సెకెండరీ తరగతుల్లో అణగారిన వర్గాలకు చెందిన 1600 మంది పిల్లలు బడిలో తమ చదువును కొనసాగించడానికి ప్రేరణ కలిగిస్తూ వారికి ధ్యాసతో కూడిన మద్దతును అందించడానికి ఈ చొరవ కార్యక్రమం లక్ష్యంగా చేసుకొంది. ఈ భాగస్వామ్యము ద్వారా కంపెనీ, చదువుకు సంబంధించిన మద్దతుతో, చేకూర్పుతో కూడిన అభ్యసన అవకాశాలను అందిస్తూ మరియు త్వరగా బడి మానేసే అవకాశాలను తగ్గిస్తూ ఈ పిల్లలను సాధికారపరచడానికి లక్ష్యంగా చేసుకొంది.

ఈ చొరవ కార్యక్రమం క్రింద, షియోమీ ఇండియా, SGF, మరియు CRY, జమ్మూ & కాశ్మీర్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పాఠశాలల్లో అందుకు తగిన కేంద్రాలను నెలకొల్పాయి. పిల్లలకు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అంశాలైన తమ చదువు మరియు జీవన నైపుణ్యాలకు సంబంధించి 3 నెలల పాటు హితబోధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. గ్రేడ్ IX నుండి గ్రేడ్ XII వరకు గుర్తించబడిన పిల్లలు కేంద్రములో నమోదు చేసుకోబడతారు.

# లవంగం నూనె వల్ల ఉపయోగాలు

లవంగాన్ని చాలా మంది కేవలం మసాలా దినుసుగానే భావిస్తారు. కానీ లవంగం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. తూర్పు ఆసియా ప్రాంతాల్లో లవంగాన్ని ఆయుర్వేద వైద్యంలో విరివిగా వాడతారు. సాంప్రదాయ వైనిస్ వైద్యంలో లవంగాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు. కూరలకు, ముఖ్యంగా బిర్యానీకి రుచి, సువాసనను జోడిస్తుంది లవంగం.

లవంగాన్ని కేవలం మసాలా దినుసుగానే కాకుండా లవంగం నూనెను విరివిగా వాడతారు. లవంగం చెట్టు యొక్క ఆకులు, కాండం, ఎండిన మొగ్గలను వివిధ ఔషధ మరియు ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. అధిక యాంటీమైక్రోబయల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్, యాంటిస్పెష్టిక్, స్టిమ్యులేటింగ్ లక్షణాల కోసం లవంగం నూనె వివిధ వ్యాధులకు ఒక ప్రసిద్ధ గృహ వైద్యంగా పరిగణించబడుతోంది.

**1. బలమైన రోగనిరోధక శక్తి:** లవంగం నూనె మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పని చేస్తుంది. నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్ గుణం క్యాన్సర్, గుండె జబ్బుల వంటి వివిధ వ్యాధులకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా స్కావెంజర్‌గా పనిచేస్తుంది. లవంగం యొక్క ఎండిన పూల మొగ్గలో తెల్ల రక్త కణాల సంఖ్యను పెంచడం ద్వారా రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడే సమ్మేళనాలు ఉన్నాయి.

**2. ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది:** అనేక క్రిమినాశక లక్షణాలతో ఆశీర్వదించబడిన లవంగం నూనెను గాయాలు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, కీటకాలు కాటు, కుట్టడం వంటి వాటికి చికిత్స చేయడానికి ఉపయోగించవచ్చు. అయితే, లవంగం నూనెను నేరుగా ఉపయోగించడం హానికరం. గాయం మరీ ఎక్కువగా ఉంటే లవంగం నూనెలో బాదం లేదా కొబ్బరి నూనె వేసి పలుచన చేయడం మంచిది. ఈ క్యారియర్ నూనెలు మీ సున్నితమైన చర్మాన్ని లవంగం నూనెను నేరుగా పూయడం వల్ల సంభవించే కాలిన గాయాల నుండి నిరోధిస్తాయి.

**3. గొంతు నొప్పి, దగ్గ, జలుబుతో పోరాడుతుంది** : దాని అధిక శోథ నిరోధక లక్షణాలు, లవంగం నూనె గొంతు నొప్పి, దగ్గు, జలుబు మరియు సైనస్టైటిస్ సమయంలో ఉపయోగపడుతుంది. అద్భుతమైన ఎక్స్‌పెక్టరెంట్ లవంగం నూనెను తీసుకోవడం వల్ల నాసికా మార్గాన్ని క్లియర్ చేయడమే కాకుండా శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. అయితే ఇది నాసికా కుహరం మరియు గొంతుపై శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

**4. మీ చర్మానికి మంచిది** : లవంగం నూనె సబ్బులు, లోషన్లు మరియు పెర్ఫ్యూమ్‌లలో కూడా లభిస్తుంది. లవంగం నూనెలో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఇది మొటిమలను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది. వాపును తగ్గిస్తుంది. అదే సమయంలో అంటు బ్యాక్టీరియాను చంపుతుంది. 2 నుండి 3 చుక్కల స్వచ్ఛమైన లవంగం నూనెను మీ స్కిన్ క్రీమ్‌తో కలపండి. మెత్తగా అప్లై చేయండి. లవంగం నూనె యాంటీ ఏజింగ్ సంకేతాలతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. లవంగం నూనెను కొన్ని చుక్కలను కాటన్ ముక్కపై వేసి, రోజుకు కనీసం రెండుసార్లు మీ ముఖానికి అప్లై చేయండి. ముడతలు మరియు కుంగిపోయిన చర్మం విషయంలో మీరు గుర్తించదగిన మార్పును చూస్తారు. లవంగం నూనెలోని స్టిమ్యులేటింగ్ లక్షణాలు చనిపోయిన చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. ఇది మీ చర్మం యవ్వనాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది.

**5. అందమైన జుట్టు కోసం** : లవంగం నూనె మీకు అందమైన జుట్టును కూడా అందిస్తుంది. మీ తలపై లవంగం నూనెను అప్లై చేయడం వల్ల రక్త ప్రసరణను పెరుగుతుంది. ఇది జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది డ్రై, డల్ హెయిర్‌కి అవసరమైన షైన్‌ని కూడా ఇస్తుంది. ఆలివ్ నూనెతో కలిపిన కొద్ది మొత్తంలో లవంగం నూనె కూడా గొప్ప కండీషనర్‌గా పని చేస్తుంది. ఉత్తమ ఫలితాల కోసం, ఈ మిశ్రమాన్ని తడి జుట్టు మీద అప్లై చేసి, దాని చుట్టూ చెప్పిన టవలను చుట్టండి. ఇరవై నిమిషాలు అలాగే ఉండనివ్వండి మరియు చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

# ఈ పువ్వుతో.. క్యాన్సర్‌కు చెక్ పెట్టండి..!

శీతాకాలంలో ఎక్కువగా దొరికే కూరగాయలలో క్యాలీఫ్లవర్ ఒకటి. క్యాలీఫ్లవర్‌తో కూర, పేపుడు, మంచూరియా, క్యాలీఫ్లవర్ పకోడీలూ, రైస్ ఐటమ్స్ కూడా చేసుకోవచ్చు. క్యాలీఫ్లవర్‌ను ఎలా చేసినా టేస్ట్ మాత్రం అదుర్స్ అనిపిస్తుంది. క్యాలీఫ్లవర్ సూపర్ ఫుడ్‌గా నిపుణులు అభివర్ణిస్తారు. దీనిలో మెండుగా ఉండే పోషకాలు.. మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని అంటున్నారు. క్యాలీఫ్లవర్‌లో టమిన్-బి, సి, కెలతో పొటాషియం, క్యాల్షియం, ఫొలేట్, ప్రొటీన్లు, ఐరన్, సోడియం, పాస్పరస్ , మాంగనీస్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. క్యాలీఫ్లవర్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియా, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడతాయి.

ఇందులోని సల్ఫోరేఫేన్ అనే యాంటీఆక్సిడెంట్ గుండె జబ్బులను నివారిస్తుందని వివిధ అధ్యయనాల్లో తేలింది. క్యాలీఫ్లవర్‌లోని పోషకాలు రక్త నాళాలు బిరుసెక్కడం, రక్తపోటు లాంటి సమస్యలను నివారిస్తుంది. రక్తం ఐరన్‌ను గ్రహించడంలో తోడ్పడుతుంది. అందువల్ల హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. కాలీఫ్లవర్‌లో కొలెస్ట్రాల్ దాదాపుగా ఉండదు కాబట్టి గుండెజబ్బులు ఉన్న వాళ్లు తింటే మంచిది. అలాగే అన్ని రకాల గుండెజబ్బులను అది నివారిస్తుంది.

**డ్రైడ్ దూరం అవుతుంది..** క్యాలీఫ్లవర్‌లోని గ్లూకోబ్రాసిసిన్, గ్లూకోరాఫనిన్, గ్లూకోనాస్ట్రిన్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. క్యాలీఫ్లవర్‌లో కోలిన్ ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తికి, నరాల వ్యవస్థకు కోలిన్ కీలకం. మనలో చాలామంది కొన్ని సార్లు సడెన్‌గా మూడ్ బాగోకపోవడం, ఏ పని చేయాలనిపించడం. ఇలాంటి వారికి క్యాలీఫ్లవర్ మెడిసిన్‌లా పనిచేస్తుంది. దీనిలోని కోలీన్ మెదడు పనితీరుని మెరుగుపరచడంతో పాటు అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా రక్షణ కలిగిస్తుంది.

క్యాలీఫ్లవర్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు శారీరక, మానసిక ఇబ్బందులను తొలగించి ఉత్సాహంగా ఉంచుతాయి.

**ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి..** శరీరంలో విటమిన్ కె లోపం ఉంటే.. ఎముకలు పెళుసుబారడం, విరగడం, ఆస్టియో పొరాసిస్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. క్యాలీఫ్లవర్‌లో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. దీన్ని తరచుగా మన డైట్‌లో తీసుకుంటే.. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి. ఇందులోని కె విటమిన్.. గాయాలను త్వరగా నయం చేస్తుంది.

**క్యాన్సర్‌కు చెక్..** క్యాలీఫ్లవర్ యాంటీ క్యాన్సర్, యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కాలీఫ్లవర్‌లోని ఇండోల్-3 కార్బినాల్ అనే స్టెరాల్ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంది. కాలీఫ్లవర్ తరచుగా తీసుకుంటే.. ప్రోస్టేట్, పెద్దపేగు, రొమ్ము, ఒవేరియన్ క్యాన్సర్ల నుంచి రక్షణ లభిస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి

**నేటి ఆరోగ్యానికి మంచిది..** క్యాలీఫ్లవర్ వ్యాధినిరోధక శక్తిని పెంచడంతో పాటు దంతాలనూ చక్కగా మెరిపిస్తుంది. ఇందులో ఏచు ఎక్కువ కాబట్టి తినేటప్పుడు నోట్లో లాలాజలం ఊరుతుంది. ఇది దంతాల ఎనామిల్‌పై మరకలు పడకుండా చూస్తుంది.

# నెయ్యి గురించి మనకు తెలియని నిజాలు

నెయ్యితో శరీరంలో కొవ్వుల స్థాయి పెరిగిపోయి, మనకు హాని చేస్తుందన్న అపోహ చాలా మందిలో ఉంటుంది. నెయ్యితో బరువు పెరిగిపోతామన్న భయంతో దీన్ని దూరం పెట్టే వారు కూడా ఉన్నారు. నిజానికి నెయ్యితో ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయన్న విషయం చాలా మందికి తెలియదు.

వైట్ రైస్ తినడం మంచిది కాదన్న సలహా వినే ఉంటారు. ఎందుకంటే వైట్ రైస్ లో ఉన్నదంతా కార్బోహైడ్రేట్స్. వెంటనే రక్తంలో కలిసిపోయి సమస్యలకు కారణమవుతుంది. కానీ, 20 ఏళ్ల క్రితం మన పెద్దలు వైట్ రైస్ కడుపునిండా తిని ఆరోగ్యంగానే ఉన్నారు కదా. కారణం నెయ్యి. అన్నంలో నెయ్యి కలుపుకుని తినడం వల్ల కార్బోహైడ్రేట్స్ వెంటనే రక్తంలో కలవకుండా నిదానంగా ఈ ప్రక్రియ జరుగుతుంది. దానివల్ల బ్లడ్ గ్లూకోజ్ ఒక్కసారిగా పెరిగిపోదు. నెయ్యి మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. చర్మం ఆరోగ్యానికి, శారీరక, మానసిక బలానికి (జ్ఞాపకశక్తి) నెయ్యి మేలు చేస్తుంది. ముఖ్యంగా శీతాకాలంలో నెయ్యిని తప్పకుండా తీసుకోవాలి. దీనివల్ల ఈ కాలంలో అదనపు ప్రయోజనాలున్నాయి.

**వింటర్ లో మంచిది:** శీతాకాలంలో నెయ్యిని తీసుకోవడం వల్ల శరీరానికి వేడినిస్తుంది. అధిక వేడిని (400 డిగ్రీల ఫారిన్ హీట్ వరకు) తట్టుకునే శక్తి నెయ్యికి ఉంది. కనుక వంటల్లో వాడుకోవచ్చు.

జీర్ణరసాల ప్రేరణకు నెయ్యి తోడ్పడుతుంది. అందుకే ఆహారంతో పాటు నెయ్యిని తీసుకోవడం వల్ల తిన్నది మంచిగా జీర్ణమవుతుంది.

నెయ్యికి యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లమ్మేటరీ గుణాలు ఉన్నాయి. కనుక దగ్గు, జలుబు తగ్గేందుకు సాయపడుతుంది. స్వచ్ఛమైన ఆవు నెయ్యి రెండు చుక్కల చొప్పున రెండు నాసికా రంధ్రాల్లో వేసుకుంటే తక్షణ ఉపశమనం దక్కుతుంది.

ఇక ఈ కాలంలో చర్మం పొడిబారి, చర్మ సమస్యలు కనిపిస్తుంటాయి. వీటికి నెయ్యి చక్కని పరిష్కారం. నెయ్యిని తీసుకోవడం వల్ల చర్మంలో తేమ శాతం పెరుగుతుంది.

**చపాతీకి నెయ్యి జోడించండి..** ఇక చపాతీ తినే వారు దానికి నూనెకు బదులు నెయ్యి జోడించుకోవడం వల్ల కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్ ఫుడ్ గా మారిపోతుంది. దీనివల్ల మరింత మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఉత్తరాదిలో చపాతీలను నెయ్యితో చేసుకుని తింటుంటారు. దీనివల్ల చపాతీల గ్లైసిమిక్ ఇండెక్స్ వ్యాల్యూ తగ్గుతుంది. అంటే బ్లడ్ గ్లూకోజ్ వెంటనే పెరగదు. హార్మోన్ల సమతుల్యతకు, బరువుతగ్గడానికి కూడా నెయ్యి సాయపడుతుంది.

# భోజనం చేసే సమయంలో నీటిని తాగుతున్నారా..

నీరు అనేది సమస్త ప్రాణకోటికి అత్యంత అవశ్యకమైన పదార్థం. నీరు లేకపోతే భూమిపై ఉండే ఏ జీవి మనుగడ సాధించలేదు. ఆహారం లేకుంటే కొన్ని రోజులైనా బతకగలం కానీ నీరు లేనిదే ఒక్క పూట కూడా జీవించలేని పరిస్థితి. నీరు ఆరోగ్యానికి చాలా అవసరం. రోజుకు కనీసం 3 లీటర్లు నీరు తాగాలని వైద్యులు చెబుతంటారు. నీటిని ఎంత ఎక్కువగా తాగితే అంత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా మంది భోజనం చేసే సమయంలో మధ్య మధ్యలో నీళ్లు తాగుతుంటారు. కొంతమంది భోజనం చేయడానికి ముందు మంచి నీరు తాగుతారు. అయితే ఇలా మధ్య మధ్యలో నీళ్లు తాగడం మంచిదేనా అనే విషయంపై నిపుణులు అనక్కిర విషయాలను చెబుతున్నారు. భోజనం మధ్యలో నీళ్లు తాగడం వల్ల ఆహారం జీర్ణం అవడం కష్టం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల టాక్సిన్స్ పేరుకుపోతుంద ని, ఆయుర్వేదం ప్రకారం కూడా భోజనం మధ్యలో నీళ్లు తాగొద్దనే విషయాన్నే చెబుతోందని వివరిస్తున్నారు. భోజనంతో పాటు నీటిని తాగడం వల్ల ప్రొటీన్లు, విటమిన్లు, పోషకాలను జీర్ణం చేసుకోవడం ఆలస్యం అవుతుందని, ఇది జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు అవరోధం కలిగిస్తుందని చెబుతున్నారు.

భోజనం చేసే సమయంలో ఎలాంటి నీటిని తాగుతున్నారనే విషయం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి. ఆల్కలైన్ వాటర్ పాట్లలోని ఆమ్లాలు మరింత పెంచుతాయి. భోజనం చేసిన తర్వాత నీళ్లు తీసుకోవడం అనేది శరీరం తీరుపై ఆధారపడి ఉంటుంది. అవసరం లేదనుకుంటే అన్నం తిన్న కొద్దిసేపటి తర్వాత తాగడమే మంచిది. అయితే.. భోజనం మధ్యలో నీరు తాగకుండా ఉండటమే మంచిది అనే విషయాన్ని నిరూపించేందుకు సైంటిఫిక్ గా ఎటువంటి అధ్యయనాలు లేవని నిపుణులు స్పష్టం చేశారు.

అయితే.. స్నానానికి ముందు ఒక గ్లాస్ వాటర్ తాగడం వల్ల రక్త పోటు అదుపులో ఉండటమే కాకుండా కంట్రోల్ లో ఉంటుంది. కొంత మందికి వేడి నీటితో స్నానం చేసిన తర్వాత నీళ్లు తాగాలని అనిపిస్తుంది. జీర్ణక్రియకు సహాయపడటానికి భోజనానికి 30 నిమిషాల ముందు ఒక గ్లాసు నీరు తాగాలి. అయితే ఎక్కువ మొత్తంలో నీటిని తాగవద్దు. ఇలా చేయడం వల్ల జీర్ణ రసాలు పలచన అవుతాయి. ఆహారం తీసుకున్న ఒక గంట తర్వాత నీటిని తాగితే మంచి ప్రయోజనాలు కలుగుతాయి.

# మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఈ ఆహారం చాలా సహాయపడుతుంది

బిజి వర్క్, అనారోగ్య జీవనశైలి మరియు ఒత్తిడితో కూడిన పని షెడ్యూల్ కారణంగా నేటి తరం ఒత్తిడి, డిప్రెషన్ మరియు పరధ్యానానికి గురవుతున్నారు. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తాయి.

కాబట్టి, మానసిక సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవడం చాలా ముఖ్యం. దీన్ని దృష్టిలో ఉంచుకుని, పోషకాహార నిపుణుడు లోవ్‌నీత్ బాత్రా మీ మానసిక ఆరోగ్యాన్ని పెంచడంలో, ఆందోళన లక్షణాలను తగ్గించడంలో మరియు మంచి మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో చాలా ప్రభావవంతమైన కొన్ని పోషకాలు ఉన్నాయని చెప్పారు.

నేటి హడావిడి జీవితంలో, సందడి నుండి దూరంగా ఉండటం అంత సులభం కాదు. అయితే, మీ మానసిక ఆరోగ్యాన్ని మీ ఆహారం ద్వారా కూడా మెరుగుపరచవచ్చు. పోషకాహార నిపుణుడు లోవ్‌నీత్ బాత్రా మాట్లాడుతూ, సరైన ఆహారాన్ని అనుసరించడం వల్ల మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు మానసిక వ్యాధులను నివారించవచ్చు. మీ ఆహారంలో చేర్చుకున్నప్పుడు గొప్ప ప్రయోజనం కలిగించే కొన్ని పోషకాలు ఇక్కడ ఉన్నాయి:

మెగ్నీషియం ఇది నాడీ వ్యవస్థను పోషించే మరియు శాంతపరిచే ఖనిజం. ఆందోళన, భయం, చంచలత్వం మరియు చిరాకు నుండి ఉపశమనానికి సహాయపడుతుంది. మీరు పొద్దుతిరుగుడు విత్తనాలు, వాల్‌నట్‌లు, అరటిపండ్లు, ఆప్రికాట్లు మరియు ఆకుపచ్చ ఆకు కూరలలో ఈ పోషకాలను సమృద్ధిగా కనుగొనవచ్చు.

ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు మూడు రకాల కొవ్వు ఆమ్లాలలో, ALA, EPA మరియు DHA, ఈ PA ఒత్తిడిని తగ్గించడంలో బాగా సహాయపడుతుంది. ఈ మంచి కొవ్వు ఆమ్లాలను శరీరానికి చేర్చడానికి చియా విత్తనాలు, అవిసె గింజలు మరియు నెయ్యిని క్రమం తప్పకుండా తినండి.

B విటమిన్లు B విటమిన్లు ఎనిమిది విభిన్న పోషకాల సమూహం, ముఖ్యంగా B6, B9 (ఫోలిక్ యాసిడ్) మరియు B12 నాడీ వ్యవస్థను మెరుగుపరచడంలో మరియు ఒత్తిడిని నిర్వహించడంలో సహాయపడతాయి. వేరుశెనగ, చిక్కుళ్లు, పచ్చి ఆకు కూరలు తీసుకోవడం ద్వారా వీటిని పొందవచ్చు.

జింక్/జింక్ మన శరీరంలో జింక్ కంటెంట్ తక్కువగా ఉన్నప్పుడు, అది GABA మరియు గ్లూటామేట్ స్థాయిలను తగ్గిస్తుంది మరియు ఒత్తిడిని పెంచుతుంది. కాబట్టి మనం జింక్ రిచ్ గార్డెన్ క్రెస్ సీడ్స్ / అలిప్ / హలీమ్ గింజలు మరియు పప్పులను తీసుకోవడం ద్వారా ఈ దుష్ప్రభావాన్ని నివారించవచ్చు.

చాలా మందికి విటమిన్ డి లోపం లేదా లోపం ఉంటుంది. మెదడు మరియు మానసిక స్థితిని నియంత్రించడంలో ఇది చాలా సహాయపడుతుంది. మానసిక వ్యాధులతో బాధపడేవారికి విటమిన్ డి లోపం ఉందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. గుడ్డు సొనలు, పుట్టగొడుగులు, పాల ఉత్పత్తులు లేదా సప్లిమెంట్లను తినడం వల్ల విటమిన్ డి పొందడం ద్వారా మీ మానసిక ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు.

# గోర్లపై తెల్లటి మచ్చలు...

కారణాలేంటనేది తెలుసుకుందాం..

**గోర్లపై తెల్లటి మచ్చలకు కారణాలు-ఎలర్జిక్ రియాక్షన్:**

గోర్లపై తెల్లడి మచ్చల వెనుక కారణం ఎలర్జిక్ రియాక్షన్ కూడా కావచ్చు, నెయిల్ పాలిష్, గ్లాస్ లేదా నెయిల్ పాలిష్ రిమూవర్ సైతం కారణం కావచ్చు. గోర్లపై తెల్లటి మచ్చలు ఎలర్జీ కారణంగా కూడా వస్తుంటాయి. ఆర్టిఫిషియల్ నెయిల్స్‌తో కూడా గోర్లకు హాని చేకూరుతుంది.

**ఫంగల్ ఇన్‌ఫెక్షన్:** ఫంగల్ ఇన్‌ఫెక్షన్ కారణంగా గోర్లపై తెల్లటి మచ్చలు ఏర్పడవచ్చు. ఇన్‌ఫెక్షన్ తొలి లక్షణం గోర్లపై తెల్లటి మచ్చలు రావడమే. అంతేకాదు..ఇన్‌ఫెక్షన్ పెరిగితే..గోర్లు లావుగా, డ్రైగా మారతాయి. అందుకే గోర్లపై తెల్లటి మచ్చలుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

**గోర్లకు గాయం:** చాలా సందర్భాల్లో గోర్లకు దెబ్బలు తగులుకుంటాయి. దెబ్బ తగిలిన 3 వారాల తరువాత గోర్లపై తెల్లటి మచ్చలు ఏర్పడుతుంటాయి. అందుకే నిర్లక్ష్యం చేయకూడదు.

**మినరల్స్ లోపం:** శరీరంలో మినరల్స్ లేదా విటమిన్ల లోపముంటే గోర్లపై తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. జింక్ లేదా కాల్షియం లోపంతో సాధారణంగా ఇలాంటి మచ్చలు కన్పిస్తుంటాయి. ఇలాంటి మచ్చల్ని తొలగించేందుకు యాంటీ ఫంగల్ మందులు వాడాలి. రక్తంలో ఎలాంటి సమస్య తలెత్తినా వైద్యుడిని సంప్రదించాలి. కాస్మొటిక్స్ ఎక్కువగా వాడకూడదు.

## టీడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు ను గెలిపించండి

**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు మార్చి 13న జరుగుతున్న నేపథ్యంలో తూర్పునియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో పెదగదిలి, ఈశ్వరదేవి నగర్, బాలమురళి సేవ సంగమ్ లో ఉన్న పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బిఎ చేపాడ చిరంజీవి రావు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒమ్మి అప్పలరాజు పట్టభద్రుల తో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం లో ప్రజాస్వామ్యం లేదని రౌడీ ల రాజ్యం ల ఉందని. మేధావులైన మీరు ఈ అరాచకం పాలనను దృష్టి లో ఉంచుకోవాలని. ప్రభుత్వం పనితీరును గమనించి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి చేపాడ చిరంజీవి రావు కు మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో విశాఖ పార్లమెంట్ ఒమ్మి పోలరావు, విశాఖపార్లమెంట్ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావు,12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ప్రధాన కార్యదర్శి పాతిన భరత్, పరదేశి ఆనంద్,ఒమ్మి రాజు,గొలుసు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గౌరి మాత లక్ష పసుపు కొమ్ముల నోము

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణం గవరపాలెంలో సాయి బృందావన్ కాలనీలో ప్రముఖ వ్యాపారవేత్త మల్ల జగన్నాథరావు మోహిణి దేవి దంపతులు మాఘమాసం బుధవారం దశమి సందర్భంగా ఆయన స్వగృహంలో శ్రీ గౌరి మాత లక్ష పసుపు కొమ్ముల నోము ఘనంగా నిర్వహించారు. దేశం, రాష్ట్ర ప్రజలు సుఖిక్షంగా ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని లక్ష పసుపు కొమ్ముల నోము నిర్వహించడం జరిగిందని జగన్నాథరావు తెలిపారు., లక్ష పసుపు కొమ్ములకు ప్రత్యేక పూజలు నైవేద్యం సమర్పించి, శ్రీ గౌరి మాత లక్ష పసుపు కొమ్ముల నోము పూజలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పసుపు కొమ్ములను (జాకెట్ ముక్క గాజులు, పసుపు కుంకాలను) ముత్తైదులకు పంపిణీ చేశారు. ముత్తైదువులు బారులు తీరి అమ్మవారి నోము వాయినాలను స్వీకరించారు.

## కళ్యాణపులోవ ఉత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలోని చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ లో చేపడేసి ఉన్న శ్రీ కళ్యాణ పోతురాజు బాబు, పెద్దింటమ్మ వారి శివరాత్రి ఉత్సవాలు ఈనెల తేదీ 18,19,20, తేదీలలో నిర్వహించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఏర్పాట్ల లో భద్రత సంబంధమైనటువంటి అంశాలను పరిశీలించేందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమిశాలి కళ్యాణపులోవ ప్రాంతాన్ని ఈరోజు పరిశీలించారు.ముందుగా స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో స్నానఘట్టాలు ను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు.

అనంతరం వాహన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు.భక్తులు కీ త్వరిత దర్శనం అయ్యేలా చూడాలని తెలిపారు.వాహన పార్కింగ్,బస్సులు వచ్చి ఎక్కడ నిలుపుదల చేస్తారు,కొత్తకోట మరియు బయట ప్రాంతాలు నుంచి వచ్చే బస్సులు ఏ విధంగా వస్తేయి ఏ విధంగా వెళ్తాయని అనే విషయాలు పరిశీలించారు.

రిజర్వాయర్ స్నానఘట్టాల వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానిక ఇన్స్పెక్టర్ కీ తెలిపారు.జిల్లా ఎస్పీ తో పాటు రావికమతం మండల ఎంపిపి పైల రాజు, కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ విభూషణ రావు తదితరులు పాలుగొన్నారు

## గంజాయి నిర్మూలన అనేది పెద్ద సమస్యగా మారింది: పీలా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఎస్పీకి గంజాయి స్మగ్లర్లు వాడిన కారులను వ్యక్తిగత అవసరాల కోసం వాడుతూ చట్టవ్యతిరేక వ్యవహారాలకు పాల్పడిన పోలీసు అధికారులను సస్పెండ్ చేసి, సిఐడి లేదా డి ఐ జి స్థాయి అధికారులతో విచారణ చేయాలని కోరుతూ అనకాపల్లి ఎస్పీ గౌతమి శాలిని కోరుతూ అనకాపల్లి మాజీ శాసనసభ్యుడు నియోజకవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ బుధవారం వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రంలో ప్రస్తుత కాలంలో గంజాయి నిర్మూలన అనేది పెద్ద సమస్యగా మారింది.ఒక పక్క ప్రభుత్వం మరియు పోలిసు శాఖ వారు గంజాయి నిర్మూలనకు కటినచర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అది కార్యరూపం దాల్చడం లేదు. అనకాపల్లి డి.ఎస్.పి సునీల్ కుమార్ వ్యవహారాలే దీనికి ఉదాహరణ.గంజాయి నిందితుల కారులను చట్ట వ్యతిరేకంగా వ్యక్తిగత అవసరాలకు వాడడం వలన పోలిసు శాఖ వారు సమాధానం చెప్పాలని కోరుతున్నాము.ఒక పక్క గంజాయిని నిర్మూలించడమే తమ లక్ష్యం అని చెపుతున్న ప్రభుత్వం పోలిసులు గంజాయి వాహనాలలోనే తిరగడం చాలా దారుణమైన విషయం.ఒక డి.ఎస్.పి స్థాయి అధికారే ఇలాంటి పనులు చేయడం వలన పోలిసు శాఖ పై ప్రజలకు ఉన్న నమ్మకం, భరోసా కోల్పోతుంది.సునీల్ పై గతంలోనే అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ ఎందుకూ సదరు అధికారిపై చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని కోరుతున్నాము. ఎన్నో అవినీతి ఆరోపణలు మరియు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారి పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని కోరుతున్నాము.

అంతేకాకుండా గతంలో తేదీ గత సెప్టెంబర్ 26న అనకాపల్లి డి.ఎస్.పి సునీల్ చేస్తున్న అవినీతిపై ఏ ఎస్ పి తో విచారణకు ఆదేశించారు.కానీ నేటివరకూ సదరు కమిటీ విచారణ చేసి ఇచ్చిన నివేదిక బయటపెట్టలేదు కదా డి.ఎస్.పి పై ఎటువంటి చర్యలు తీసుకోవలేదు. దీనివలన మొత్తం పోలిసు శాఖ పైనే ప్రజలలో నమ్మకంపోతుంది. అందువలన గంజాయి కారును చట్టవ్యతిరేకంగా ఉపయోగిస్తూ మరియు ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఎస్పీ సునీల్ కుమార్ పై ఏ ఎస్ పి స్థాయి అధికారి కాకుండా డి ఐ జి స్థాయి అధికారి లేదా సిఐడి విచారణ చేయాలనీ, సదరు పోలిసు అధికారులపై శాఖపరంగా కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అని మాజీ ఎమ్మెల్యే పీలా కోరారు. ఈ కాపీ వివరాలను విశాఖ డిజి రాష్ట్ర డిజిపి కి పంపారు.

## టీడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : బుడుమూరి గోవింద్

**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు మార్చి 13 వ తేదీన ఉన్నందున తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో 9 వ వార్డు పరిధి ప్రశాంతి నగర్, సంజయ్ గాంధీ కాలనీ లో ఉన్న పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బిఎ చేపాడ చిరంజీవి రావు బి.ఎ, బి ఈ డి,పి హెచ్ డి మొదటి ప్రాధాన్యత (1)ఓట్ వేసి అధ్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారాన్ని చేశారు.

ఈ సందర్భంగా బుడుమూరి గోవింద్ పట్టభద్రుల తో మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం పై ప్రజలు విసిగిపోయారని, చట్టాలను గౌరవించకుండా ఇష్ట రాజ్యం గా తుక్లాక్ పాలనా చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి కి త్వరలోనే బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉందని ఈ అరాచక పాలనను దృష్టి లో ఉంచుకోవాలని. ప్రభుత్వం పనితీరును గమనించి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి డాక్టర్. చేపాడ చిరంజీవి రావు ను గెలిపించాలని ప్రచారం చేస్తూ కరపత్రాలు ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో 9 వ వార్డు ప్రధాన కార్యదర్శి గెడ్డవలస వెంకట్రావు, ఒమ్మి రాజు, అప్పాజి, సియ్యాద్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులే దొంగ నంబర్ ప్లేట్లు మారిస్తే ప్రజల పరిస్థితి ఏమిటీ

### అనకాపల్లి డి.ఎస్.పి సునీల్ పై డిఐజితో విచారణ చేయాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి ప్రదేశ్ గా మారుస్తున్నారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. గంజాయి పై ఉక్కుపాదం అంటే గంజాయి మాఫియాను ప్రోత్సహించడమా అని ప్రశ్నించారు. పోలీసులే వాహనాలకు దొంగ నంబర్ ప్లేట్లను మారిస్తే ప్రజల పరిస్థితి ఏమిటనీ అన్నారు. పోలీసులే గంజాయి వాహనాలో తిరుగుతుంటే ప్రజలు ఏం నేర్చుకుంటారు అని అన్నారు. బుధవారం అనకాపల్లి జిల్లా ఎస్పి గౌతమి శాలి కీ వినతిపత్రం అందజేశారు. గతంలోనే డి.ఎస్.పి సునీల్ కుమార్ అవినీతిపై ఎస్పీకి నివేదించినా ఆయనపై చర్యలు తీసుకోలేదనీ అన్నారు. వెంటనే ఈ ఘటనపై డి ఐ జి లేదా సిఐడి తో విచారణ జరిపించాలని, బాధ్యులైన

అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు గంజాయి రవాణాలో సీజ్ చేసిన వాహనాన్ని ఎలా వినియోగిస్తారు అని అన్నారు. ఇలాంటి ఘటన వలన పోలిసు శాఖపై ప్రజలకు నమ్మకం పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్ట బాలాజి, మళ్ళ సురేంద్ర, మాధం శెట్టి నీలబాబు, కాయల మురళి, సబ్బవరపు గణేశ్,కొణతాల శ్రీనివాసరావు, తలారి కాళి నాయుడు, సిద్ధి రెడ్డి సూర్యనారాయణ, ఎం ఎస్ ఎన్, అక్కిరెడ్డి రమణ బాబు, ఆనాల తాతి నాయుడు, కరణం రమణ, మాజీ సర్పంచ్ ద్వారపురెడ్డి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మొఘలు సామ్రాజ్య పతనం..స్వతంత్ర్య రాజ్యాలను నెలకొల్పిన సామంతులు

**హైదరాబాద్:** మొఘలు సామ్రాజ్య పతన దశలో.. సామంతులంతా మొఘలులకు గవర్నర్లుగా పనిచేసిన వారు తామే నవాబులమని ప్రకటించుకున్నారు. అలా దక్కన్‌కు గవర్నర్‌గా పనిచేసిన ఆసఫ్‌జాహీ బిరుదాంకితుడు ఉల్ ముల్క్ 1724లో హైదరాబాద్ రాజ్యాన్ని స్థాపించారు. అపూర్వమైన వనరులు, భూములు ఉన్న ఈ ప్రాంతంలో.. సాలార్‌జంగ్-1 సంస్కరణలతో అభివృద్ధి పరుగులు పెట్టింది. నిజాం సామ్రాజ్యం దేదీప్యమానంగా వెలిగింది. 1948లో భారత్‌లో విలీనమయ్యేదాకా.. హైదరాబాద్‌లో రైల్వేలు, రోడ్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, పరిశ్రమలు, తంతి-తపాలా, టెలిఫోన్.. ఇలా ఎన్నెన్నో అభివృద్ధి పనులలో అగ్రికంగా ముందుకు సాగింది. అంతటి ఘనతను సాధించిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్.. ఆ తర్వాత రాజభరణాలలో కాలం గడిపాడు. రాజభరణాల రద్దు తర్వాత నిజాం వంశం ప్రభ కోల్పోతూ వచ్చింది. ఇప్పుడు వారసుల మధ్య ఆధిపత్య పోరు ప్రారంభమైంది.

**8వ నిజాం మరణం తర్వాత**

ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ తన వారసత్వాన్ని కొడుకులకు కాకుండా.. మనవడు నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్‌కు అప్పగించారు. 1967 ఏప్రిల్ 6న ఆయన చౌమొహల్లా ప్యాలెస్‌లో ఎనిమిదో నిజాంగా బాధ్యతలు స్వీకరించారు. రూ. 25 వేల సంపద ఉన్న ముకర్రంజా.. క్రమంగా తన ఆస్తులను కోల్పోతూ.. చివర దశలో తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో ఓ రెండుపడకల అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో జీవనం గడిపారు. గత నెల 15న ఆయన మరణించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో హైదరాబాద్‌లో నిర్వహించింది. ముకర్రంజా మరణంతో.. నిజాం కుటుంబంలో వారసత్వ పోరు ప్రారంభమైంది. తొమ్మిదో నిజాం ఎంపికపై విభేదాలు మొదలయ్యాయి.

## ఘనంగా పరదేశమ్మ పండుగ

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం పి. పొన్నవోలు గ్రామంలో పరదేశమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహి%శి%చారు . గ్రామస్తులు అందరూ ఏకస్తులై నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో వేకువ జాము నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పసుపు, కుంకుమలు చెల్లించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. పి. పొన్నవోలు పంచాయతీ గదబా పాలెం, పెదకుంద%శి%పేట,చిన కుందాం పేట జి. చిడిపిలె, ఆర్. కొత్తూరు, ఆర్ దిబ్బలపాలెం, తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుంటున్నారు.ఈ సందర్భంగా స్థానిక పులఖండం కుటుంబీకులు మరియు అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారి విగ్రహం కి రంగులు తో సర్వ సుందరం గా తయారు చేసారు.అమ్మవారికి గజమాలు వేసి ప్రత్యేక పూజలు కార్యక్రమాలను చేశారు .పులకండం కుటుంబికులు ఎక్కడున్నప్పటికీ కూడా ఈ పండగను అందరూ కలుసుకొని ఉమ్మడి కుటుంబంగా పండుగను ఘనంగా నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది.ఈ పండుగకు ప్రత్యేకత ఉంది ఈ గ్రామంలో ప్రస్తుతం గ్రామంలో భారీ విద్యుత్ దీపాలంకరణ,భారీ మందుగూడు సామగ్రి తో అమ్మవారి సంబరం నిర్వహించడం జరిగింది.

## కళ్యాణపు లోవ జాతరకు ఏర్పాట్లు

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం చీమలపాడు పంచాయతీ మారుమూల గిరిజన ప్రాంతమైనటువంటి కళ్యాణ లోవ శ్రీ పోతురాజు బాబు పెద్దింటమ్మ తిరునాళ్ల ఈ నెల 18,19,20, తేదీలు లో జరిగే మహా శివరాత్రి ఏర్పాట్లు అన్ని కూడా చురుగ్గా సాగుతూన్నాయి.ఉత్సవాలు నిర్వహణ కు ముందస్తు సమావేశం స్థానిక కొత్తకోట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. శనివారం,ఆదివారం రెండు రోజులు ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పైల రాజు గ్రామ సర్పంచ్ లోవరాజు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు గుమ్మడి సత్యదేవ్, మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు,చోడవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజన్న నరసింహులు, గ్రామ ఉపసర్పంచ్ పండల దేవా, వైసీపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శంకర్రావు, భీమరాతి వెంకట్, కొత్తకోట ఎస్సై భూషణ్ రావు, ఎమ్మెల్యే ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెళ్ళంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విజయరామరాజుపేట మరిడిమాంబ ఉత్సవం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో విజయ రామరాజు పేటలో 116 సంవత్సరాలు చరిత్ర కలిగిన గ్రామ దేవత శ్రీ మరిడిమంబ అమ్మవారి జాతర మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పలక రాము తెలిపారు.మా పూర్వీకులు కుడా మహోత్సవాన్ని ఘనంగా నిర్మించే వారిని ఆయన తెలియజేశారు. పండుగ రోజు ఉదయం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహిస్తారు, భక్తులు అమ్మవారి దర్శించుకుని మొక్కలు తీసుకుంటారని వారు తెలియజేశారు. ఆలయం వద్ద పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసాదాలు పంపిణీ చేస్తారు, ఈ పండుగ రోజు రాత్రి అమ్మవారిని పురవీధులలో ఊరేగించడం జరుగుతుందని ఊరేగింపులో మహిళా కళాకారులచే కోలాటం, చిటికెలు, తప్పెడ గుళ్ళు , నేలవేషాలు వంటి పలు జానపద కళారూపాలు తోపాటు, రాత్రి జాతరలో , శెట్టిబలిజ యువకులు సహకారంతో సంఘం బిల్డింగ్ వద్ద డూప్ బాబాయ్ డూ ప్రోగ్రాం, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో మోహన్ ఆర్కెస్ట్రా, విజయరామరాజుపేట కాపు యువకుల సంఘం ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి వద్ద బాస్ పార్టీ ప్రోగ్రాం, కృష్ణ మందిరం వద్ద యాదవ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నాటు-నాటు డాన్స్ ప్రోగ్రాం, గ్రామ కమిటీ సభ్యులు సహకారంతో అమ్మవారి గుడి వద్ద ది ప్లేస్ డాన్స్, సులభ కాంప్లెక్స్ వద్ద 18బాయ్స్, వై వాసు ఆధ్వర్యంలో పూనకాలు లోడింగ్ డాన్స్ బేబీ డాన్స్ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు,కొండకొప్పాక ఫైర్ వర్క్స్ బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు. ప్రసిద్ధి చెందిన బొంతశీను ఆధ్వర్యంలో భారీ విద్యుత్ అలంకరణతో పండగ జరుపుకుంటామని అని తెలియజేశారు. పండగ రోజు ప్రజాప్రతినిధులు అధికారులు అమ్మవారి దర్శనానికి వస్తారని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ , వైస్ ప్రెసిడెంట్ బొట్టిలి అప్పారావు, కోశాధికారి పిట్ల బుడ్డేశ్వర రావు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ సూపరింటెండెంట్‌కు ఘన సన్మానం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధానిగా సేవలు అందజేస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన సేవలు మరింతగా అందించాలని నేవల్ డాక్ యార్డ్ కేటిబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కోరారు. బుధవారం కేజీహెచ్ సూపరింటెండెంట్‌కు డాక్టర్ పి. అశోక్ కుమార్ ను అసోసియేషన్ సభ్యులు బృందం మర్యాదపూర్వకంగా కలిసి సింహాద్రినాథుని జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబుతో పాటు అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలతో పాటు వసతి సౌకర్యాలు కూడా మరింతగా మెరుగుపడ్డాయి అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో రోగులకు మరింత సేవలు అందించేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజివి, రమణ మిరియాల శ్రీను భాస్కర్ గురునాథ్ రాంబో కిక్ బాక్సింగ్ కోచ్ కనకరాజు, తదితర సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పోలమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీలో వెలసిన శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో మంగళవారం సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాప శ్రీ తేజ శర్మ అభిషేకాలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఏప్రిల్ లో జరగబోయే పంచ రాత్రి మహోత్సవాలకు ఆలయ కమిటీ ఎప్పటి నుంచే సన్నాహాలు చేస్తున్నారు.

# గాజువాక తెదేపా కార్యాలయంలో జగన్‌రెడ్డి రక్త చరిత్ర పుస్తక ఆవిష్కరణ

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి తీరును మండిపడ్డారు. బుధవారం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగనాస ర రక్త చరిత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాజువాక తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రశాంత్ కిషోర్ ఆదేశాల మేరకు వివేకా హత్య మరియు కోడి కత్తి రాష్ట్ర ప్రజలను మోసగించి అవినాష్ రెడ్డి, మరియు వారికి సహరించిన ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి 87 వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్, 67. వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు , జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, 87. వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ ముత్యాలనాయుడు, గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్. జిల్లా పార్లమెంటరీ బి.సి సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు రతన్ కాంత్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొల్లి సెంట్ రాజు, రాష్ట్ర పార్టీ నాయకలు చెరుకూరి నాగేశ్వరరావు, గాజువాక బిసి సెల్ అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు ,తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలునాయుడు, జిల్లా పార్టీ నాయకులు నామల పెంటయ్య,74 వార్డ్ క్లస్టర్ వియ్యపు కోండాబాబు, జిల్లా కార్యదర్శి గోమాడా వాసు, వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు, వార్డ్ అధ్యక్షులు కొవిరి హరికృష్ణ, గోలగాని రమణ, మడిసి కనకరాజు, కోయిలాడ శంకరరావు, కదిరి పాలారరాజు పోతిన వెంకటేశ్వర రావు రెట్టి సంతోష, జగదీష్ మహిళనాయకులు పోలవరపు జ్యోతి, నమ్మి పుష్ప లత, యమ్. రాణి, జి.ప్రమీలా మరియు గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన లాల్ కృష్ణ

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, ఫార్మాసిటీ క్రీడా మైదానంలో జేశాప్ అనుబంధ సంస్థ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మా సిటీ, రాంకీ ఫౌండేషన్ సయుక్త సౌజన్యంతో నిర్వహించ తలపెట్టిన రొంగలి కారు నాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను విశాఖ ఫార్మాసిటీ ఎండి డా" వి.వి. లాల్ కృష్ణ బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా సీనియర్ జర్నలిస్టు స్వర్గీయ కారు నాయుడు , జేసాప్ వ్యవస్థాపక అధ్యక్షులు కీ"శే"సోడిశెట్టి దుర్గారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పోటీలో తలపడే జట్లకు సంబంధించిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మైదానంలో బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు . అనంతరం విశాఖ ఫార్మాసిటీ ఎండి మాట్లాడుతూ జర్నలిజానికి కారు నాయుడు చేసిన సేవలను కొనియాడారు. కారు నాయుడు పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని టోర్నమెంట్ నిర్వహణకు కారణమైన పరవాడ జర్నలిస్టులను ఈ సందర్భంగా ప్రశంసించారు. జర్నలిస్టులకు ఉమ్మడి రాష్ట్రాల్లో క్రీడా పోటీలకు నాంది పలికిన జర్నలిస్ట్ స్పోర్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు సోడిశెట్టి దుర్గారావు సేవలు మరువలేనివని అన్నారు. ఆయన స్ఫూర్తిని క్రీడా జర్నలిస్టులు కొనసాగించడం సంతోషకరమన్నారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే జర్నలిస్టులకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఫార్మాసిటీ గ్రౌండ్లో క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా ఉంటు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటూ ఉంటారన్నారు. జర్నలిస్టులు తమ ఆరోగ్య పరిరక్షణకు ఏదో ఒక క్రీడను అలవాటుగా చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జర్నలిస్టు క్రీడలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొనే జట్లకు ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ భక్తి, లైజనింగ్ ఏజీఎం రామురెడ్డి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా"శ్రీకాంత్, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. లోకేష్, ఎండి. రాజు, జేశాప్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, అనకాపల్లి, పరవాడ, పెందుర్తి ,గాజువాక, గాజువాక జేసాప్, వైజాగ్ వెట్ వారియర్స్, వెట్ టైగర్స్ చెందిన క్రికెట్ జట్ల సభ్యులు, పరవాడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జి - 20 పనుల పురోగతిని పరిశీలించిన నగర మేయర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి -20 సదస్సు పనుల పురోగతిని సంబంధిత గుత్తేదారుని అడిగి తెలుసుకున్నారు. బుధవారము ఆమె ఆర్కే బీచ్ నుండి వైఎంసి వరకు చేపడుతున్న వివిధ ఇంజనీరింగ్, పారిశుధ్య పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మార్చి నెలలో జి - 20 సదస్సు విశాఖ నగరంలో నిర్వహిస్తున్నందున నగర సుందరీకరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎంతోమంది దేశ విదేశాల నుండి అతిథులు నగరానికి విచ్చేసిన సందర్భంగా వారికి ఎటువంటి లోటుపాటులు అసౌకర్యం కలగకుండా చూడవలసిన బాధ్యత మనదేనని అందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. కాలువలోని వ్యర్థాల తొలగింపు ప్రక్రియ దగ్గరుండి పరిశీలించారు. పారిశుధ్యం, విద్యుత్తు దీపాలలంకరణ, రోడ్ల మరమ్మత్తు, ఫుట్ పాత్లు, ప్రజా మరుగుదొడ్లు, త్రాగునీరు, నగర సుందరీకరణ తోపాటు ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులను స్వయంగా సంబంధిత గుత్తేదారులను అడిగి తెలుసుకున్నారు.

# మానవతా - నైతికతల ప్రకారం జీవించడమే జీవిత సాఫల్యం

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** జమాఅతే ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ జోన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి 20 వరకు మానవతా - నైతికత అనే పేరిట నిర్వహించ తలపెట్టిన రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని జమాఅతె ఇస్లామీ హింద్ చింతపల్లి బాధ్యుల షేక్ రెహ్మాన్, షేక్ ఉమర్ లు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ పక్క పాత్రికేయుల సమక్షంలో సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కిరణ్, అదే క్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత ల చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమాఅతే ఇస్లామీ హింద్ బాధ్యులు మాట్లాడుతూ భగవంతుడు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జీవితాన్ని గడపడమే అసలైన జీవితమని, మానవతా విలువలను కాపాడుతూ నైతికతతో జీవితాన్ని గడపడమే జీవిత సాఫల్యమన్నారు. విభిన్న మనస్తత్వాల మనుషుల సమూహమే సమాజమని ఆ సమాజంలో జీవించే ప్రతి వ్యక్తి కులమతాలకు అతీతంగా భగవంతుని ఆజ్ఞానుసారం జీవించడమే మానవతా - నైతికత విలువల యొక్క సారాంశం అని అన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలోని రోగులకు పండ్లు (ఫ్రూట్స్) అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రుక్మిణి, లావణ్య లతోపాటు అనిల్, షేక్ వల్లి, రహిమాన్, రహీం, లతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

# స్నేహం గొప్పది - కేఎన్ఆర్

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక గవర్నమెంటు హైస్కూల్ 1990-91 బ్యాచ్ లో బీజేపీ గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ మరియు విశాఖపట్నం విమానాశ్రయం సలహాదారుల కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావుతో కలసి చదువుకున్న కొట్నాన.కృష్ణ తిరుపతి గారి కుమారుడు పరుడు మోహనరావు వివాహం సందర్భంగ బిసి రోడ్డు బానోజితోటలో గల కృష్ణ ఇంటికి వెళ్లి కేఎన్ఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ రక్త సంబంధం కన్నా స్నేహం గొప్పదని అన్నారు. గాజువాక జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో 1990-91 లో పదవ తరగతి వరకు తనతో కలసి చదువుకున్న కృష్ణ తనను గుర్తుపెట్టుకొని ప్రత్యేకంగా ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

SRI SANKARAMATHAM, VISAKHAPATNAM.
INVITATION

Srirasthu Subhamasthu Avignamasthu

Sri Chandra Mouleeswaraya Namaha

JAYA JAYA SANKARA HARA HARA SANKARA

Sri Sankara Bhagavat Paadaachaarya Paramparaagata Moolamnaaya Sarvagnyapeetha
Sri Kanchi kamakoti Pithadheeswarulu Jagadguru Sri Sankaracharya of Kanchipuram

Sri Sri Sri Sankara Vijayendra Sarswathi Maha Swami Varu
Has been camping at Visakhapatnam being part of Dharma Vijaya Yatra
and has been blessing the devout.
On the occassion of His Holiness completing Visakhapatnam Yatra
citizens of Visakhapatnam are gratefully organizing

POURA ABHIVANDANA SABHA
at
AU CONVENTION CENTER,Beach Road,
from 5.00 PM onwards on Tuesday, 21-02-2023
We earnestly request the countless devotees with there family and friends
to take part in this auspicious function and be blessed by Sri Swami Varu

Your's in Devotional Service
Sri Sankara Matham.

CONTACT PHONE NUMBERS
98480 90255 | 98482 65155 | 91330 74370 | 98496 45932


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488